వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 24, జనవరి 2024 16 పేజీలు



# ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలి

## కలెక్టర్ సిక్తాపట్నాయక్



16లో..

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:* ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వైద్య సేవల కోసం వచ్చే ప్రజలకు ఉత్తమ సేవలను అందించాలని హనుమ కొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం హనుమ కొండ జిల్లా కాజిపేట మండలం కడిపికొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ

# వరంగల్‌లో తెరపైకి.. కొత్త ముఖాలు

### లోకసభ ఎన్నికలకు కసరత్తు చేస్తున్న పార్టీలు


- రాష్ట్రంలో గెలుపుతో కాంగ్రెస్ శేణుల్లో జోష్
- ఓటమితో కసిగా ఉన్న బీఆర్ఎస్
- మోదీ చరిష్మాపై బీజేపీ ఆశలు
- గెలుపు వ్యూహాలను రచిస్తున్న ప్రధాన పార్టీలు
- అభ్యర్థుల ఎంపికకు సన్నాహాలు

*ప్రభాతవార్త, వరంగల్ :* రాజకీయ పార్టీలు మరో సమరానికి సన్నద్ధమవుతున్నాయి. లోకసభ ఎన్నికలకు ప్రధాన పార్టీలు కసరత్తు ప్రారంభించాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి చివరి వారం సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్ వెలువతుందన్న అంచనాల నేపథ్యంలో గెలుపు గుర్రాలను ఎంపిక చేసే పనిలో ప్రధాన పార్టీల నేతలు సన్నద్ధమవుతున్నారు. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు గెలుపు వ్యూహాలను రచిస్తున్నాయి. వరంగల్ పార్లమెంట్ స్థానం కైవసం చేసుకునేందుకు క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహిస్తున్నారు. వరంగల్‌లో తెరపైకి కొత్త ముఖాలు రానున్నట్లు సమాచారం. ఎన్నిలక షెడ్యూల్ వెలువడటానికి ముందే అభ్యర్థులను ఎంపిక చేసేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. వరంగల్ పార్లమెంట్ స్థానంలో పరధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలలో మూడు ప్రధాన పార్టీలు ప్రాతినిధ్యం ఉండడం, అన్ని పార్టీలు గణనీయంగా ఓట్లు సాధించడంతో పార్లమెంట్ ఎన్నికలు రసవత్తరంగా సాగే అవకాశాలున్నాయి.

2లో..

**ప్రధాన పార్టీలో తీవ్రమైనా పోటీ..**

**వరంగల్ లోకసభ ఎన్నికలకు ప్రధాన పార్టీల టికెట్ల కోసం తీవ్రమైన పోటీ కనిసిస్తోంది. వరంగల్ పార్లమెంట్ పరధిలోని ఏడు నియోజవర్గాలు ఉన్నాయి. వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి, వర్ధన్నపేట, పరకాల, భూపాలపల్లి నియోజక వర్గాలు వరంగల్ పార్లమెంట్ పరిధిలోని వస్తాయి. అయితే ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ ప్రధాన రాజకీయ పార్టీలోని ఆశవహులో హడావుడి మొదలైంది. వరంగల్ నియోజకవర్గం ఎస్సీలకు రిజర్వు చేశారు.**




2 వ పేజీలో...

# వేసవిలో త్రాగునీటి ఎద్దడిపై ముందస్తు చర్యలు చేపట్టాలి

16 పేజీలో...



కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

*మహబూబాబాద్, ప్రభాతవార్త* వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులను ఆదే శించారు. మంగళవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ అధికారులు, మున్సిపాలిటి పరిధిలో మున్సిపల్ కమిషనర్లు త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి కొరత లేకుండా మున్సిపాలిటి పరిధిలోని ఈదులపూసపల్లి రహదారిలో ఉన్న చెరువులను ముందస్తుగా నీటితో

# రోడ్డు కబ్జాలపై కన్నెర్ర

16 పేజీలో

- అక్రమ నిర్మాణాలపై బల్దియా కొరడా
- నిబందనలకు విరుద్ధంగా ఉన్న వర్ణం షాపింగ్‌మాల్ ఆక్రమణ తొలగింపు
- పోచమ్మమైదాన్ వరకు వున్న ర్యాంపుల కూల్చివేత



*ప్రభాతవార్త, వరంగల్ :* వరంగల్ కార్పొరేషన్ అధికారులు ఎట్టకేలకు కళ్లు తెరిచారు. మంగళవారం ఉదయం రోడ్డు ఆక్రమణపై

# లక్ష్మీదేవి పేటలో.. దారుణం

వివరాలు 2 లో..

- వికలాంగురాలైన చెల్లెను గొడ్డలితో నరికిన అన్న
- ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న మహిళా
- చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలింపు

నిందితులపై కేసు నమాదు చేసిన వెంకటాపూర్ పోలీసులు





*వెంకటాపూర్, ప్రభాతవార్త :* తోడ బుట్టిన చెల్లెలు అని చూడ కుండా ఓ అన్న వికలాంగు రాలైన చెల్లెలును గొడ్డలితో నరికిన దారుణ సంఘ టన వెంకటాపూర్ మండలంలోని

# లక్ష్మీదేవిపేటలో దారుణం

మొదటి పేజి తరువాయి

లక్ష్మీదేవిపేట గ్రామంలోని పొన్నం శ్రీహరికి ఒక్క కుమారుడు, ముగ్గురు కుమార్తెలుండగా అందులో ఇద్దరు కుమార్తెలు వికలాంగులు. ఒక్క కుమారుడు, ఒక కుమార్తె వివాహం జరుగగా ఎవరికి వారే జీవనం సాగిస్తున్నారు. అయితే మిగతా ఇద్దరు కుమార్తెలు పూర్తి వికలాంగురాళ్లు, తన తండ్రి చనిపోయిన తరువాత, తల్లితో కలిసి జీవిస్తున్నారు. తన తండ్రి బ్రతికి ఉన్నప్పుడే తాను సంపాదించిన ఆస్తులను అందరికి పంపిణీ చేసి, వికలాంగురాళ్లయిన ఇద్దరు కుమార్తెలకు





కొంత భూమిని ఇచ్చారు. వీరికున్న భూమిని తమకు ఇవ్వాలని కుమారుడు పొన్నం సమ్మయ్య గత కొన్నేళ్లుగా ఇద్దరు చెల్లెల్లను, తల్లిని అడుగుతున్నాడు. తాము ఏమి పనిచేసుకోలేని వికలాంగులం తమకు అదే జీవనాధారం మేము భూమిని ఇవ్వమని వారు పేరొన్నారు. భూమి విషయమై అన్న సమ్మయ్య, చెల్లెళ్లతో నిత్యం గొడవలకు దిగే వాడు. తమకు ఆరోగ్యం సరిగా లేదని, చికిత్స నిమిత్తం, మిగతా అవసరాల కోసం భూమిని వేరే వారికి ఇద్దరు చెల్లెళ్లు విక్రయించారు. భూమిని ఎవరు కొనవద్దని సమ్మయ్య గొడవ చేయగా, వారు ములుగు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. దీనిని మనసులో పెట్టుకొని మంగళవారం ఉదయం సమ్మయ్య, అతని భార్యతో కలిసి ఇంట్లోకి వెళ్లి వృద్ధురాలును, మరొక చెల్లెను కొట్టారు. ఆరు బయట ముఖం కడుక్కుంటున్న పొన్నం సారమ్మను సమ్మయ్య గొడ్డలితో నరికాడు. సుమారు అరగంట పాటు గొడ్డలి పట్టుకొని ఇంటి చుట్టూ తిరుగుతూ దూషించాడు. గొడ్డలిని చేత పట్టుకొని గ్రామంలో మరో కాలనీలో ఉంటున్న తన కుమారుడి ఇంటికెళ్లి జరిగిన విషయాన్ని వారికి తెలిపి, గ్రామ పంచాయతీ వద్దకు వచ్చాడు. పోలీసులు గ్రామానికి రాగా వారికి సరెండర్ అయ్యాడు. ఇదంతా గమనించిన ఇరుగుపొరుగు వారు ఎవరు కూడా బయటకు రాలేదు. సుమారు 40 నిమిషాలు రక్తపు మడుగులో విలవిల లాడింది. పోలీసులకు సమాచారం అందంగా వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు వెంటనే స్పందించి సంఘన స్థలానికి హుటాహుటిన చేరుకొని రక్తపు మడుగులో కొన ఊపిరితో ఉన్న సారమ్మను అప్పటి వరకు అంబులెన్స్ రాకపోవడంతో పోలీసులే తన వాహనంలో ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ములుగు లో ప్రాథమిక చికిత్స చేసిన వైద్యులు పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎంకు రెఫర్ చేశారు. ప్రస్తుతం ఆసుపత్రిలో




చికిత్స పొందుతుందని, ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు పేర్కొంటున్నట్లు సమీప బంధువులు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై చల్ల రాజు తెలిపారు.

# వరంగల్‌లో తెరపైకి కొత్త ముఖాలు

మొదటి పేజీ తరువాయి

గత పార్లమెంట్ ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి పసునూరి దయాకర్ విజయం సాధించారు.

**కాంగ్రెస్‌లో పోటాపోటీ..**

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ సత్తా చాటి 12 స్థానాలకు గాను 10 స్థానాల్లో విజయం సాధించింది. మంచి ఊపు మీద ఉన్న కాంగ్రెస్ ఈ సారి ఎట్టి పరిస్థితులో ఎంపీ సీటు గెలువాలని గ్రౌండ్ వర్క్ స్టార్ట్ చేసింది. ఇందులో భాగంగా వరంగల్ లోకసభ కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా మంత్రి కొండా సురేఖ కూడా నియమించింది. కాంగ్రెస్ టికెట్ కోసం మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్‌రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్టార్‌గా పని చేస్తున్న హరకోట్ల రవి ప్రయత్నం చేస్తున్నారు. దొమ్మాటి సాంబయ్య, ఇటీవల స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓటమి చెందిన సింగపురం ఇందిర, యువనేతలు పెరుమాండ్ల రామకృష్ణ, పరమ్ జ్యోతి, భారతి టికెట్ కోసం తమ గాడ్ ఫాదర్లతో ముమ్మర ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే ఏఐసీసీ ప్రతినిధులు రంగంలోకి దిగి అభ్యర్థుల ఎంపిక వేటలో ఉన్నట్లు సమాచారం.

**బీఆర్ఎస్ సన్నాహక సమావేశాలు..**

అసెంబ్లీ ఫలితాల్లో హ్యాట్రిక్ చేజార్చుకున్న బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోంది. గత రెండు సార్లు పార్లమెంట్ ఎన్నికల్లో పసునూరి దయాకర్ విజయ సాధించడంతో ఎట్టి పరిస్థితిలో ఈ సారి విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని చూస్తోంది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులుగా ఎవరెవరు బరిలోకి దిగుతారన్న దానిపై అంచనాకు రావాలని, అందుకు తగ్గట్లుగా తమ అభ్య ర్థులను ఎంపిక చేయాలని బీఆర్ఎస్ అధిష్ఠానం భావిస్తోందని తెలిసింది.

**బీజేపీ అభ్యర్థిగా మందకృష్ణ లేక రిటైర్డ్ డీజీపీ కృష్ణ ప్రసాద్ ?**

ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రధాని మోదీ ఇటీవల హైదరాబాద్ పరేడ్‌గ్రౌండ్స్ వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మాదిగ ఓటు బ్యాంక్‌ను ఎక్కువ శాతం కైవసం చేసుకునే దిశగా బీజేపీ పావులు కదుపుతుంది. ఈ క్రమంలో మంద కృష్ణ మాదిగను వరంగల్ లోక్‌సభ ఎన్నికల బరిలోకి దించితే మాదిగల ఓట్లు తమకే పడుతాయన్న నమ్మకం బీజేపీ నేతలు ఉన్నారు. ఈ క్రమంలో లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాన పార్టీల తరఫున అభ్యర్థుల ఎంపిక కొత్త సమీకరణాలకు తెర తీయబోతోంది. అలాగే బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉన్న రిటైర్డ్ డీజీపీ కృష్ణప్రసాద్‌ను వరంగల్ ఎంపీ స్థానం నుంచి బరిలో దింపేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కృష్ణ ప్రసాద్‌కు వరంగల్‌తో ఆత్మీయత పెనవేసుకుంది. ఆయల వరంగల్ నిట్‌లో బీటెక్ చదవారు. అలాగే వరంగల్‌లో డీఐజీగా విధులు నిర్వర్తించినప్పుడు ఆయనకు ఇక్కడి ప్రజలతో ప్రత్యేక అనుబంధం ఏర్పడింది. ఇక్కడి ఈ క్రమంలో బీజేపీ ఎంపీగా ఎంపిక చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# శీనన్నకు చివరి వీడ్కోలు

## నివాళులర్పించిన ప్రముఖులు

## శిష్యుని పాడేమోసిన గురువు మార్నేని

ఐనవోలు,ప్రభాతవార్త

ఐనవోలు గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు,నందనం సొసైటీ డైరెక్టర్ వడిచర్ల శ్రీనివాస్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందిన విషయం విదితమే.లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న తన కుమారుడు కమలహాసన్‌కి తండ్రి మరణ వార్త తెలవగానే మంగళవారం ఐనవోలుకి చేరుకోగా అంత్యక్రియలు ముగిశాయి.కాంగ్రెస్ పార్టీలో మాజీ మండల అధ్యక్షుడిగా,మల్లన్న ఆలయ కమిటీ మాజీ చైర్మన్‌గా,ప్రస్తుతం నందనం సొసైటీ డైరెక్టర్‌గా ఉన్న ఆయన రెండేళ్ల క్రితం బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్,డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో కలిసి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.అలాగే మాజీ ఎమ్మెల్యే,బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్,కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ వర్ధరాజేశ్వర్‌రా వు,కంటెస్టెంట్ ఎంపి దొమ్మటి సాంబయ్యలు మృతదేహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు.



కుటుంబ సభ్యులను పరా మర్శించి ఓదార్చారు. శ్రీనివాస్ హఠా న్మరణం చెందడంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో పాటు ప్రజాప్రతి నిధులు చేరుకొని ఆయన భౌతిక దేహానికి నివాళులర్పించి అంతిమ వీడ్కోలు పలికారు.దహన సంస్కారంలో డిసిసిబి చైర్మన్ ముందుండి నడిపించారు. పరామర్శలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,వైస్ ఎంపీపీ తంపుల మోహన్,సింగారం సొసైటీ చైర్మన్ దోపతి జయపాల్,సిపిఐ జిల్లా నాయకులు మేకల రవి,స్తానిక సర్పంచ్ జన్ను కుమారస్వామి,పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు,మాజీ సర్పంచ్ ఆడెపు దయాకర్,కాంగ్రెస్ మండల నాయకులు కొత్తూరి సునీల్,ఎండి రఫీ,రహీం,యాకర సాంబయ్య, మాజీ ఎంపిటిసి బొల్లెపల్లి మధుగౌడ్,ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్,బిఆర్ఎస్ మండల నాయకులు మునిగాల సమ్మయ్య,పల్లకొండ సురేష్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీ టీసీలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతమే ధ్యేయం

## బీజేపీ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడు గంట రవికుమార్

## ధర్మారం పార్టీ ఆఫీస్‌లో బాధ్యతల స్వీకరణ

ప్రభాతవార్త, వరంగల్ :

పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వరంగల్ బీజేపీ జిల్లా నూతన అధ్యక్షుడు గంట రవికుమార్ తెలిపారు. మంగళవారం గీసుగొండ మండలం ధర్మారంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎలక్షన్స్‌లో బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర, ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి పుష్పగుచ్ఛాలు అందజేసి,శాలువలతో ఘనంగా సన్మానించారు,

# బట్టీలపై పట్టింపేది...?

## -దర్జాగా ఇటుక బట్టీల వ్యాపారం

## -పట్టించుకోని అధికారులు

## -వాల్టా చట్టానికి తూట్లు

పరకాల- ప్రభాతవార్త:

పరకాల డివిజన్‌లో అక్రమ ఇటుక బట్టీల నిర్వాహణ జోరుగా సాగుతుంది. సీజన్ వచ్చిందంటే మడు పువ్వులు ఆరు కాయలుగా బట్టీల నిర్వాహకులు కోట్లాది రూపాయలు దండుకుంటున్నారు. ఒకవైపు పర్యావరణాన్ని కాపాడే క్రమంలో గత ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి హరితహారం కార్యక్రమాన్ని చేపడితే ఇటుక బట్టీల నిర్వాహకులు మాత్రం చెట్లను నరుకుతూ బట్టీలకు ఉపయోగిస్తున్నారు. పట్టపగలే పంట పొలాల నుంచి సారవంతమైన మట్టిని తరలిస్తున్నప్పటికి అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

**నిబంధనలకు పాతర...**

ఇటుక బట్టీని నిర్వహించాలంటే పలు నిబంధనలు ఉన్నాయి. బట్టీ నిర్వహణ ప్రాంతం వ్యవసాయానికి పనికి రానిభూమి అయి ఉండాలి. గ్రామానికి దూరంగా ఉండాలి పంట పొలాలకు చేరువలో ఉండకూడదు. గ్రామాల్లో ఇందుకు విరుద్ధంగా బట్టీలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా స్థానిక రెవెన్యూ, మైనింగ్ అధికారుల వద్ద నుంచి బట్టీ నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలి. బట్టీని కాల్చేటప్పుడు వరి పొట్టుతోనే కాల్చాలి. నిబంధనలకు విరుద్ధంగా కలపతో కాల్చుతున్నారు.

**నిర్వహణకు ఇతర రాష్ట్రాల కూలీలు....**

వీటి నిర్వాహణకు మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒడిసా రాష్ట్రాల నుంచి కూటీలను తక్కువ కూలీ రేట్లకు తీసుకొచ్చి నిర్వాహకులు ఎక్కువ లాభాలను గడిస్తున్నారు.

**ఉచిత విద్యుత్ దుర్వినియోగం....**

వ్యాపారులు ఇటుకల తయారీ కేంద్రం వద్ద బోరు వేయించి దానికి ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకొని సర్వీస్ కనెక్షన్ పొందాలి. అందుకు అయ్యే ఖర్చును విద్యుత్ శాఖకు చెల్లించాలి. కానీ బట్టీల వ్యాపారులు అందుకు విరుద్ధంగా సమీప వ్యవసాయ బావులు, భూములు లీజుకు తీసుకొని రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్‌ను దుర్వినియోగం చేస్తున్నారు.

**ధరల దందా....**

ట్రాక్టర్ ఇటుక లోడును రూ.9వేల నుంచి రూ.11వేల వరకు విక్రయిస్తున్నారు. గతంలో ట్రాక్టర్ ఇటుక రూ. 6వేల లోపు ఉండగా నేడు ఒక్కో ట్రాక్టర్‌పై 3 నుంచి 5వేల వరకు అదనంగా విక్రయిస్తున్నారు. దీంతో ఒక్కో వ్యాపారి కోట్లు గడిస్తున్నారు. తక్కువ ఖర్చు ఆదాయం ఎక్కువ ఉండటంతో ప్రక్క ప్రాంతాల వారికే ఈ వ్యాపారం చేస్తుండటం గమనార్హం.



# మనస్థాపం చెందిన వ్యక్తి ఆత్మహత్య

దుగ్గొండి, జనవరి 23, ప్రభాతవార్త

దుగ్గొండి మండలం గిర్నిబావి గ్రామ పంచాయతీలో కాంటిజెన్సి వర్కర్‌గా పనిచేస్తున్న మహేందర్(38) భార్యభర్తల మధ్య గొడవలతో మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు దుగ్గొండి ఎస్ఐ పరమేశ్వర్ తెలిపారు. మృతుడి తండ్రి జనార్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గిర్నిబావికి చెందిన రమను వివాహం చేసుకొని స్థానిక గ్రామ పంచాయతీలో కాంటిజెన్స్ వర్కర్‌గా పని చేస్తున్నాడు. తాగుడుకు బానిస అయిన మహేందర్ తరుచు భార్యభర్తలకు గొడవలు అయ్యేవన్నారు. ఇటీవల తన భార్య రమ వేములవాడకు వెళ్లగా ఈ నెల 19న తిరిగి ఇంటికి రాగా దంపతుల మధ్య గొడవ జరిగిందన్నారు. దీంతో రమకు తీవ్ర గాయాలు కావడంతో మనస్థాపం చెందిన మహేందర్ క్రిమీ సంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. వెంటనే వరంగల్ ఎంజిఎంకు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స



[illegible] మృతిచెందినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. తన కొడుకు మృతిపై ఎలాంటి అనుమానం లేదని మృతుని తండ్రి జనార్ధన్ తెలిపారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారన్నారు.

# మురహరి మధుసూదన్‌కు ఘనంగా సన్మానం



దుగ్గొండి, జనవరి 23, ప్రభాతవార్త

మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో మురహరి మధుసూధన్ జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం బహుజన సాహిత్య, అకాడమి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన 2023- 24 సంవత్సరానికి గాను మధుసూధన్‌కు జాతీయ సేవా రత్న అవర్డును అంద జేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యుల బృందం విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ సేవా సమితి ద్వారా చేసిన కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డును బహూకరించారన్నారు. ఈ అవార్డు అందుకున్నందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలగొండ రామస్వామి, ఉపాధ్యాయులు సుశీల, అహ్మద్, సంధ్యారాణి, మహేష్, జుమ్మిలాల్, జనార్ధన్, నరేష్, కరుణ తదితరులు పాల్గొన్నారు.

# భవ్యరామమందిర నిర్మాణం భారత సంస్కృతికి సోపానం

నల్లబెల్లి, జనవరి 23, ప్రభాతవార్త

అయోధ్యలో భవ్యరామమందిర నిర్మాణం భారత సంస్కృతి, సంప్రదాయాలకు, సనాతన ధర్మాలకు సోపానమని పలువురు పేర్కొన్నారు. మండలంలోని రుద్రగూడెం గ్రామంలో కాకతీయ బ్రిలియంట్ స్టార్ ఇంగ్లీషుమీడియం పాఠశాలలో విద్యార్థులు జై శ్రీరాం నామం ఆకృతిలో వినూత్నంగా తమ భక్తిని చాటుకున్నారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన ఆదర్శవాణి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో విద్యార్థులు సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి రూపంలో వస్త్రాలు ధరించి పలువురుని ఆకట్టుకున్నారు. భవ్యరామ




మందిర నిర్మాణంలో ప్రతిష్టకాబడిన బాలరాముని విగ్రహ పండుగ గత రెండురోజులుగా మండలంలోని అన్ని గ్రామాల్లో కొనసాగుతూనే ఉంది. ప్రతి ఇంటికి పచ్చటి మామిడి తోరణాలు, ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. సనాదన ధర్మంలో ప్రపంచంలోనే



భారతదేశం గొప్పదని తెలియజేసేవిధంగా భక్తులు చాటిచెప్పారు.

## ఆర్థిక బలోపేతం వైపు మహిళలు అడుగులు వేయాలి



నల్లబెల్లి, జనవరి 23, ప్రభాతవార్త

మహిళలు వీవోఏలుగా ఏర్పడి ఆర్థికభలోపేతం వైపు అడుగులు వేసుకుంటూ వీవో ఆధీనంలోనే పని చేయాలని డీఆర్‌డీవో ఏపీడీ శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలోని మథర్‌థెరిస్సా మహిళా సమాఖ్య కార్యాలయంలో వీవోఏల ప్రత్యేక సమావేశం అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీడీ మాట్లాడుతూ మహిళా సంఘాలు అన్ని రంగాల్లో ముందుండి ఆర్థిక పరిపృష్టి సాధించాలని జనవరి 31 నుండి ఫిబ్రవరి 15లోపు సూచించిన లక్ష్యం పూర్తి చేయాలన్నారు. ఆయన ఆదేశించారు. వ్యాపార అభివృద్ధికి పునాధులు వేయడంతో పాటు స్వయం సహాయక సంఘాల ద్వారా కుటీర పరిశ్రమలు చిన్నపరిశ్రమలను పెంపొందించుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. బ్యాంకులకు సంబంధించిన లావాదేవీలలో తీసుకున్న రుణాలను త్వరితగతిన కట్టించడంతో పాటు మళ్లి తీసుకునేవిధంగా అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోనే నల్లబెల్లి మహిళా సమాఖ్య ముందు వరుసలో ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి ఆర్ఎం సైదురెడ్డి, ఐబిడీపీఎం దయాకర్, డీపీఎంలు భవాణి, అనిత, ఏపీఎం సునిత, సమాఖ్య పాలకమండలి సభ్యులు అన్ని గ్రామాల వీవోఏలు పాల్గొన్నారు.

## రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నల్లబెల్లి, జనవరి 23, ప్రభాతవార్త

మహిళా రక్షణ చట్టాలపై ప్రతి మహిళా అవగాహన కలిగి ఉండాలని గ్రామీణ పేదరిక నిర్మూళన సంస్థ డీపీఎం భవాణి పేర్కొన్నారు. మండలంలోని సఖీ సెంటర్ కేంద్రం నుండి నిర్వాహకురాలు వల్లె శ్రీలత పాల్గొని మాట్లాడుతూ మహిళలు బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై హింసలపై అవగాహన కల్పిస్తూ వాటి పరిష్కారానికి మహిళలు హక్కుల పట్ల అవగాహన కలిగి ఉంటే సులభతరం అవుతుందన్నారు. ఆడ, మగ పిల్లలను సమానంగా పెంచాలని తదితర అంశాలపై క్షున్నంగా వివరించారు. మహిళలకు సమస్యలు ఎదురైనప్పుడు మహిళా హెల్ప్‌లైన్ 181, 100కు సమాచారం అందించి తక్షణ రక్షణ పొందాలని వారు సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఏపీఎం సునిత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# నేరాలు-దారుణాలు

## కొండాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యాలు కల్పించాలి



నర్సంపేట, జనవరి 23, ప్రభాతవార్త

కొండాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యాలు కల్పించాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్రఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్ డిమాండ్ చేశారు. మంగళవాం నర్సంపేట ఆర్టీసీ డిపో ముందు ధర్నా అనంతరం వినతిపత్రం అనంతరం ఆయన మాట్లాడుతూ కొండాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఆసరవెల్లి వరకు బస్సు వస్తున్నది ఈ బస్సును కొండాపూర్ వరకు సాగించాలని దాదాపు 30 మంది విద్యార్థులు గ్రామం నుండి పట్టణానికి చదువు కోసం రావడం జరుగుతుందన్నారు. బస్సు రావట్లేదని పేద విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారన్నారు. కావున తక్షణమే బస్సును కొనసాగించాలని మా యొక్క డిమాండ్ అంతేకాకుండా నర్సంపేట డివిజన్లో గ్రామాలలో బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. అట్టి గ్రామం గుర్తించి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కన్వీనర్ సమట వర్షన్, జిల్లా నాయకులు కే.నాగరాజ్, రామకృష్ణ, ఎల్.రాజు, వెంకటేష్, శివమణి, మల్లయ్య, రాయకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్కమారి కాపు సంఘం మండల కమిటీ ఎన్నిక

దుగ్గొండి, జనవరి 23, ప్రభాతవార్త



లక్కమారి కాపు సంఘం మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా ఆవుల నర్సింహారెడ్డిని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆ సంఘం సమావేశం జరిగింది. కార్యదర్శి ఎరుకల యుగేందర్, కోశాధికారి కొనకటి లింగమూర్తి, ఉపాధ్యక్షులు అనుముల మల్లారెడ్డి, ఊరటి లింగారెడ్డి, సహాయ కార్యదర్శి పొన్నాల ప్రతాప్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు యార శ్రీనివాస్, కొనకటి రాజు, కొనకటి రాజేందర్, శోభన్, ఏడాకుల లింగారెడ్డి, ఊరటి రాజరెడ్డి, సింగరెడ్డి రాజు, గౌరవ అధ్యక్షులు ఏడాకుల ఉమామహేశ్వర్‌రెడ్డి, ముఖ్య సలహాదారులు యార రఘులను ఎన్నుకున్నారు. ఈ కమిటి జిల్లా కమిటీ అధ్యక్షుడు ఏడాకుల మల్లారెడ్డి, ఊరటి రవి, ఊరటి మైపాల్‌రెడ్డి, ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కొనకటి స్వామి, ఎర్ర సాంబయ్య, ఎర్ర రాజిరెడ్డి, కొనకటి రాజు, కొనకటి చిన్నమల్లయ్య, పెండ్లి వెంకటేశ్వర్లు, ఏడాకుల రమణారెడ్డి, ఏడాకుల నాగరాజు, యార మోహన్‌రెడ్డి, పెండ్లి రవి, యార మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దార్థలో విద్యార్థులకు చెకుముఖి టాలెంట్ పోటీ పరీక్షలు

చెన్నారావుపేట, జనవరి 23, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల హైస్కూల్‌లో జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో పాఠశాల స్థాయిలో చకుముఖి టాలెంట్ పోటీ పరీక్షలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం అండెం కర్ణాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్‌పై మరింతగా అవగాహన కల్పించడానికి ఇలాంటి టాలెంట్ పరీక్షలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ప్రస్తుత పోటీ రంగంలో ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలన్నారు. ఈ పరీక్షలల్లో ఎంపికైన విద్యార్థులకు మండలస్థాయిలో పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడి రమేష్‌గౌడ్, జక్కుల జగదీశ్వర్, విష్ణు, వల్లవేణు, గణేష్, కళ్యాణ్, కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు -ప్రతి పేదవాడిని సంతృప్తి పరచాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం -గ్రామశాఖ ద్వారానే సంక్షేమ పథకాల అమలు -కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా.. -సిఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలో రాష్ట్రాభివృద్ధి సాధ్యం -కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే దిశా నిర్దేశం**



**చిట్యాల, జనవరి 23, ప్రభాతవార్త**

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో క్యాంపు కార్యాలయాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. అనంతరం మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి అధ్యక్షతన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి చెందనుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలతో పాటు ఇతర సంక్షేమం ద్వారా ప్రతి పేదవాడిని సంతృప్తి పరచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు కట్టంగూరి రామనరసింహ రెడ్డి, గాజర్ల అశోక్, ఓరం సమ్మయ్య, కాట్రేవుల సాయిలు, దొడ్డి కిష్టయ్య, ముకిరాల మధు వంశీ కృష్ణ, దపేట రమేష్, మూల శంకర్ గౌడ్, రాజ కొమురయ్య, గడ్డం కొమురయ్య, అనిల్, రవి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కుమార్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, మహిళా నాయకులు జ్యోతి, లక్ష్మి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**కాళేశ్వరం(మహదేవపూర్), జనవరి 23, ప్రభాతవార్త**

ప్రముఖ దేశభక్తులు, స్వతంత్ర పోరాటంలో కీలకపాత్ర నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని పురస్కరించుకొని స్థానిక సుభాష్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నెహ్రూక్లబ్ అధ్యక్షులు ఆన్కారి ప్రభాకర్, వైద్యాధికారి డాక్టర్ సంతోష్ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల అలంకరణ చేశారు. కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ వామన్‌రావు, నెహ్రూ యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జాడీ గట్టయ్య, సుభాష్ యూత్ క్లబ్ కన్వీనర్ ఆన్కారి సుధాకర్, కలికోట వరప్రసాద్, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ ఆయూబోద్దిన్, ప్రియదర్శిని యూత్ క్లబ్ అధ్యక్షుడు రఫీయోద్దీన్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. పన్నాల కిషన్ రావు, కలికోట దేవేందర్, షంషీర్‌లతో పాటు గ్రామంలోని పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. సుభాష్ యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కేదారి ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. భారతదేశ స్వాతంత్ర పోరాటంలో సుభాష్ చంద్రబోస్ కీలకంగా వ్యవహరించి ప్రజలలో చిరస్థాయిగా నిలిచి ఉన్నాడన్నారు. ప్రతి ఏటా సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేయడం, సుభాష్ చంద్రబోస్ జాతికి చేసిన సేవలను స్మరించడం పట్ల డాక్టర్ సంతోష్ అభినందనలు వ్యక్తం చేశారు.

# అయోధ్య కరసేవకున్ని సన్మానించిన బిజేపి నాయకులు



**రేగొండ, జనవరి 23, ప్రభాతవార్త**

మండలకేంద్రంలో తిరుమలగిరి వాస్తవ్యులు ప్రముఖ జర్నలిస్టు, పూర్వం ఏబివిపి విద్యార్థి, మాజీ బిజేపి నాయకులు కటకం రాజును మంగళవారం బిజేవైఎం, బిజేపి నాయకులు, తిరుమలగిరి గ్రామానికి చెందిన బిజేపి నాయకులు సన్మానించారు. ఈసందర్భంగా ఏబివీపి నాయకులు మాట్లాడారు. కటకం రాజు విద్యార్థి దశలో విద్యార్థుల సమస్యలపై ఏబివీపిలో ఉండి పోరాటం చేశారని గుర్తు చేశారు. భారత ఉక్కు మనిషి ఎల్కే అద్వానీ పిలుపుమేరకు 1990లో పరకాలలో ఇంటర్ చదువుతూ అయోధ్యలో రామమందిర నిర్మాణం కోసం కరసేవకుడిగా 1500కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. అయోధ్యకు చేరే గ్రామంలో కర సేవకులను అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టడం జరిగిందన్నారు. అక్రమ అరెస్ట్‌లో 15రోజులుగా జైలు జీవితం గడిపినట్లు రాజు తెలిపారు. రామ మందిరం నిర్మించడం ఆనందంగా ఉందని, మరోకసారి అయోధ్యకు వెళ్లి రామున్ని దర్శించుకుంటానని రాజు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిజేవైఎం, బిజేపి నాయకులు తూర్పాటి మల్లేష్, పెండ్యాల రాజు, సామల నరేందర్, వరప్రసాద్, చల్ల విక్రమ్, తిరుమలగిరి, రేగొండ గ్రామస్థులు సుంకరి మనోహర్, దయ్యాల కుమారస్వామి, నిమ్మల విజేందర్, రెంటాల వెంకటస్వామి, పన్నాటి శ్రీనివాస్, ఆకుతోట తిరుపతి, మల్యాల కొమురయ్య, కటకం సంపత్, కట్ల సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యేవజన సంఘం మండల అధ్యక్షునిగా రాజేందర్



**చిట్యాల, జనవరి 23, ప్రభాతవార్త**

అంబేద్కర్ యువజన సంఘం చిట్యాల మండల అధ్యక్షునిగా మండలకేంద్రానికి చెందిన సిగముల రాజేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య, జిల్లా అధ్యక్షుడు పుల్ల ప్రేమ్‌సాగర్‌లు తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో మాజీ మండల అధ్యక్షుడు బొడ్డు ప్రభాకర్ ఆధ్వర్యంలో కమిటీని నియమించినట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా కటుకూరి శ్రీనివాస్, టేకు రవి, ప్రధాన కార్యదర్శిగా మ్యాదరి సునీల్, సహాయ కార్యదర్శిగా కనకం తిరుపతి, సాంస్కృతిక కార్యదర్శిగా దాసరపు నరేష్, కోశాధికారిగా గుర్రపు రాజమౌళి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గురుకుంట్ల కిరణ్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా నాయకులు జోగుల రాజు, జన్నే యుగంధర్, గుర్రపు రాజేందర్, నాయకులు అనోతు రాజు నాయక్, పాముకుంట్ల చందర్, కుమ్మరి నరేష్, పుల్యాల సురేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ కాటారం సబ్ డివిజన్ ఇంచార్జ్‌గా కుమార్ యాదవ్

**-ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు గౌడ్**

**కాటారం, జనవరి 23, ప్రభాతవార్త**



సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక కాటారం సబ్ డిజన్‌లోని కాటారం, మహదేవపూర్, మల్హార్‌రావు, మహముత్తారం, పలిమెల ఐదు మండలాలకు ఇంచార్జ్‌గా మల్హార్‌రావు మండలంలోని తాడిచర్ల గ్రామానికి చెందిన చింతల కుమార్ యాదవ్‌ను నియిమించినట్లు సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసి, నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడారు. సమాచార హక్కు చట్టం బలోపేతం చేయడంలో భాగంగా సమాచార హక్కు చట్ట ఉద్యమకారునిగా సనిచేయాలని పిలుపునిచ్చారు. అవినీతి నిర్మూలన, పాలన పారదర్శకత పెంచడానికి చట్టం దోహద పడుతుందన్నారు. తనను సమాచర హక్కు చట్టం రక్షణ వేదిక కాటారం సబ్ డివిజన్ ఇంచార్జ్‌గా నియమించిన జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు గౌడ్‌కు కుమార్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. కాటారం సబ్ డివిజన్‌లోని ఐదు మండలాల్లో సమాచార హక్కు చట్టాన్ని బలోపేతం చేస్తానని కుమార్ యాదవ్ ప్రకటించారు.




# ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి



**-మహదేవపూర్ ఎస్సై కొట్టే ప్రసాద్**

**కాళేశ్వరం(మహదేవపూర్), జనవరి 23, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద మహదేవపూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో ఆటో, కార్ డ్రైవర్‌లతో కలిసి మండల ప్రజలకు రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాంద్‌రూట్‌లో ప్రయాణించే వారు, అతివేగంతో వాహనాలను ప్రానించే వారి పట్ల తగు జాగ్రత్త చర్యలు పాటించాలన్నారు. వాహనాలు నడుపుతూ అతివేగంగా, అజాగ్రత్తగా మద్యం తాగి వాహనాలు నడిపితే ప్రమాదాలకు లోనై కుటుంబాలను అబాసుపాలు చేసుకుంటున్నారని కావున వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ వాహన పత్రాలతో పాటు వాహన ఛోదకుల లైసెన్స్‌లు కలిగి నిర్ధిష్టమైన వేగంతో ప్రయాణించాలని సూచించారు. ఈకార్యక్రమంలో వారివెంట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితురాలిని పరామర్శించిన శ్రీనుబాబు



**మహముత్తారం, జనవరి 23, ప్రభాతవార్త**

వ ం ప ా వ ు త్తా ర ం మండలంలోని యామన్‌పల్లి గ్రామానికి చెందిన కొండగోర్ల అంకమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతుండగ వారిని ఐటీ. పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శించారు. చికిత్స పొందుతున్న అంకమ్మ ఆరోగ్య పరిస్థితిని గూర్చి వైద్యులను అడిగి మెరుగైన వైద్యం అందించాలని శ్రీనుబాబు ఆదేశించినట్లు తెలిపారు.

# పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన

**మహముత్తారం, జనవరి 23, ప్రభాతవార్త**

పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలపై మంగళవారం మండల పంచాయతీ అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్ని యంపిడిఓ పెద్ది ఆంజనేయులు మంగళవారం నిర్వహించారు. 2023లో అనిన శాఖల ద్వారా గ్రామాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, ఏశాఖలో ఎన్ని నిధులు ఖర్చు అయినవి అనే వివరాలను నమూనాలో నింపి 25వ తేదీలోగా ఆన్‌లైన్ అప్‌లోడ్ చేయాలని చెప్పారు. కార్యక్రమంలో తాసీల్దార్ డి.శ్రీనివాసరావు, యంపిఓ యం.శ్రీనివాస రావు, ఏంఏఓ కల్వల సతీష్ కుమార్, వైద్యాధికారి డాక్టర్ సందీప్, పశువైద్య అధికారి అభిషేక్, ఐసిడియస్ సూపర్‌వైజర్‌లు మమత, భాగ్యలక్ష్మి, ఏపిఓ మోరె కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.



# ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 23 ప్రభాతవార్త :**
ఆల్ యూనివర్శిటీస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయు సర్వసభ్య సమావేశం కేయూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్‌లో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆల్ యూనివర్శిటీస్ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్ల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ హాజరై మాట్లాడుతూ గత 25ఏళ్లుగా కేయూలో పనిచేస్తున్న దినసరి వేతన లంసమ్, క్యాజువల్ ఉద్యోగులను ఔట్‌సోర్సింగ్‌గా మార్చే కుట్ర జరుగుతుందని, దీనివలన ఉద్యోగులలో అభద్రతా భావం ఏర్పడి మానసకంగా కృంగి పోతున్నారన్నారు. గత ఆరేళ్లుగా ఉద్యోగుల జీతాలు పెరగక నిత్యావసర సరుకుల ధరలు పెరిగినందున కుటుంబాలు పోషించుకునే స్థోమత లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ విధానాన్ని పూర్తిగా రద్దుచేయాలన్నారు. గతంలో జీవో 578ప్రకారం పెంచిన విధంగానే 12సంవత్సరాలు నిండిన ఉద్యోగులను దినసరి వేతన ఉద్యోగులుగా మార్చి జీతం పెంచాలని, 12సంవత్సరాలు పూర్తిగాని ఉద్యోగులకు 50శాతం జీతం పెంచాలన్నారు. దినసరి వేతన ఉద్యోగులను టైం స్కేల్ ఉద్యోగులుగా మార్చాలని, జనవరి 29రోజున వీసీ బిల్డింగ్ ముందు ధర్నా, ఫిబ్రవరి 5న రిలేనిరాహార దీక్షలు, ఒకవేళ ఉద్యోగులకు జీతాలు పెంచని యెడల 16రోజునుంచి సమ్మెకు వెళ్లడం




జరుగుతుందని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మెట్టురవి, ఉపాధ్యక్షులు కచ్చకాయల చిరంజీవి, కేయూ సీఐటీయు అధ్యక్షులు ఆకుతోట రామచందర్, వైస్ ప్రసిడెంట్ రాజు, ఎం.మధు, వి.నిరంజన్‌రెడ్డి, డి.కృష్ణ, ఎండి.నవీన్, శోభ, శ్రీనివాస్, సందీప్, రవి, మొగిలి, రాజేందర్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎఫ్‌ఎమ్‌ఎస్ సాంఘీక సేవా సంస్థ సేవలు అద్వితీయం

**-వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని**

**ప్రభాతవార్త-సుబేదారి:**
ఎఫ్ఎంఎస్ సాంఘీక సేవా సంస్థ సేవలు అధ్వితీయమని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హన్మకొండ సుబేదారిలోని ఎఫ్ఎంఎస్ సాంఘీక సేవా సంస్థ ఆధ్వర్యంలో సంఘీభావ దినోత్సవం సందర్భంగా వనం మహిళా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎఫ్ఎమ్ఎస్ సాంఘీక సేవా సంస్థ వనం మహిళా సహకర సంఘం సేవలు అద్వితీయమని అన్నారు. స్వచ్ఛందంగా హెల్త్ క్యాంపులు పెడుతూ, నిరుపేద మహిళలకు నిరంతరం సేవలు అందించడం చాలా హర్షనీయమని అన్నారు. ఇలాంటి సేవలు మరింతగా చేస్తూ మీ సంస్థ ముందుకు




నడపాలని అన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి



**ప్రభాతవార్త-బాలసముద్రం:**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట 63వ డివిజన్‌కు చెందిన సయ్యద్ యాకుబ్ పాషా సోదరుడు అఫ్జల్ గుండెపోటుతో మరణించగా వారి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని ప్రార్థిసున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కుసుర్ పాషా, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, గంగుల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు కోటేశ్వర్, బోయిని కుమార్ యాదవ్, కాంటెస్ట్ కార్పొరేటర్‌లు వస్కుల శంకర్, సందేల విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మడి బాబు, గుర్రం అమర్నాథ్, క్యాప్ రాజు, నర్సింగ్, కాసర్ల నాగేష్, సత్యవరం, మధుకర్, చిన్న, చింటు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ వాకర్స్ అసోసియేన్ నూతన కమిటీ ఎన్నిక



**ప్రభాతవార్త-బాలసముద్రం:**
హనుమకొండ యాదవనగర్‌లోని కెనాల్‌కట్ట వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన ఎన్నికల్లో నూతన అధ్యక్షులుగా కుసుమ లక్ష్మీ నారాయణ, ప్రధాన కార్యదర్శిగా పాడుగుల నర్సయ్య, కోశాధికారిగా అనిల్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా ఎండి. శంషోద్దీన్, సాంబయ్య, సహాయ కార్యదర్శిగా రమేష్, లక్ష్మినారాణలను ఎన్నుకున్నారు. ఈ అసోసియేషన్‌కు గౌరవ అధ్యక్షులుగా 4వ డివిజన్ కార్పొరేటర్ బొంగు అశోక్‌యాదవ్, ముఖ్య సలహాదారుడు సుదాకర్, ముగ్దుమ్‌లను ఎన్నుకున్నారు.

## కుమారస్వామి సేవలు మరువలేనివి



**పర్వతగిరి, జనవరి 23, ప్రభాతవార్త**
జడ్పిహెచ్ఎస్ గోపనపల్లి పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన పుచ్చ కుమారస్వామి ఆత్మీయ వీడ్కోల సమావేశాన్ని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యయుడు జంపాల లింగమూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల నోడల్ అధికారి జి.లింగారెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఎ.బిక్షపతి గ్రామ సర్పంచ్ పంజ మహేష్, ఎంపిటిసి సూర రమేష్, ఉభయ పాఠశాలల ఎస్ఎంసి చైర్మన్‌లు కుమారస్వామి, రజితలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉభయ పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పాఠశాల విద్యార్థులు, పూర్వ విద్యార్థులు కుమారస్వామిని ఘనంగా షీల్డ్, శాలువాతో, సన్మానపత్రంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌వో లింగారెడ్డి మాట్లాడుతూ కుమారస్వామిసార్‌పై విద్యార్తులు చూపించిన ఆత్మీయత, అభిమానం, అతని పనితీరుకు నిదర్శనమన్నారు. మండల కార్యకలాపాలలో కుమారస్వామి భాగస్వామ్యాన్ని పంచుకున్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిషలు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేయూ అభివృద్ధికి వేయికోట్లు కేటాయించాలి

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 23 ప్రభాతవార్త :**
కేయూ కమిటీ ఆధ్వర్యంలో జస్వంత్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి మాట్లాడుతూ గత పదిసంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం విద్యను అందులో ప్రత్యేకంగా ఉన్నత విద్యను అభివృద్ధిచేయడంలో విఫలమైందని అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని దీనమైన స్థితికి విద్యారంగ పరిస్థితి, ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో దిగజారిపోతుందని ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణ సాధనలో ముఖ్యపాత్ర పోషించిన యూనివర్శిటీగా పేరుపొందిన కేయూ ఎంతో ప్రాముఖ్యత పోషించిందన్నారు. అలాంటి విశ్వవిద్యాలయం నేడు నిధుల కొరత రెగ్యులర్ ప్రొఫెసర్ లేక కొత్త అసిస్టెంట్ ప్రొఫెసర్ రిక్రూట్‌మెంట్ లేక సమస్యల వలయంగా విద్యార్థులను దోచుకోవడమే లక్ష్యంగా మారిందని ఆరోపించారు. రాష్ట్ర హైకోర్టు ఏర్పాటు చేయడానికి వంద ఎకరాలు కేటాయించడం తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్‌చేశారు. సమావేశంలో మంద శ్రీకాంత్, స్టాలిన్, జస్వంత్, ప్రదీప్, కార్తిక్, అఖిల్‌కుమార్, ప్రణయ్, సాయి పాల్గొన్నారు.




## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**ప్రభాతవార్త-కరీంబాద్:**
సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కరీమాబాద్‌లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు నివాళులు అర్పించారు.



## వచ్చే నెలలో హైదరాబాద్ మున్నూరుకాపు యువత రాష్ట్రస్థాయి సమావేశం

**ప్రభాతవార్త-కరీమాబాద్:**
మున్నూరు కాపు యువత తెలంగాణ రాష్ట్రస్థాయి సామావేశాన్ని వచ్చే నెల రెండవ వారంలో హైదారాబాద్‌లో నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ అన్నారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీ మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టి ప్రచారం చేసి మున్నూరు కాపుల ఓట్లను కాంగ్రెస్ పార్టీకి పడేలా చూసింది కాబట్టి ఎంతోమంది మున్నూరు కాపుల కార్పొరేషన్ ఏర్పడుతుందని ఆశతో మా బతుకులు మారుతాయి అన్న ఆలోచనతో కాంగ్రెస్ పార్టీకి ఓటేశారు, కాబట్టి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన మున్నూరు కాపు కార్పొరేషన్ విషయంలో ప్రభుత్వం పైన ఏ విధంగా ఒత్తిడి చేయాలో ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుంది. అలాగే త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మున్నూరు బిడ్డలకు ఎక్కువ సీట్లు వచ్చేలా చూసివారి గెలుపుకు ప్రచారాన్ని ఏ విధంగా చేయాలి అనేదానిపైన ప్రధానంగా చర్చించడం జరుగుతుంది. ఈ సమావేశానికి మున్నూరుకాపు యొక్క రాష్ట్ర కమిటీ మరియు జిల్లా అధ్యక్షులు మరియు నియోజకవర్గ ఇన్చార్జిలు ఈ సమావేశంలో తప్పనిసరిగా పాల్గొనాలి. సమావేశ తేదీని వచ్చే నెల మొదటి వారంలో తెలిజేస్తామని అన్నారు.


## జిల్లా కుమ్మరి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన టిబిసిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్

**ప్రభాతవార్త-కరీమాబాద్:**
తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం వరంగల్ జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్‌ను తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ వారి నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు రుద్రారపు కుమారస్వామి, ముదిరాజ్ సంఘం నాయకులు పోలబోయిన పులి, బీసీ జిల్లా నాయకులు నూనె రవి, రమేష్, శ్రావణ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన గంటా రవికుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన రావు పద్మ

**ప్రభాతవార్త-సుబేదారి:**
భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా నియమితులై మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించిన గంట రవికుమార్‌కు జిల్లా బిజెపి నాయకులతో కలిసి శుభాకాంక్షలు బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ తెలియజేశారు.



# ప్రమాదాల జంక్షన్ జంగాలిపల్లి వై జంక్షన్

**జంగాలపల్లి వై జంక్షన్ వద్ద ప్రమాదాలు**

**ప్రమాదాలతో ప్రాణాలు కోల్పోతున్న ప్రజలు**

**నివారణ చర్యలు చేపట్టాలని పోలీసులకు విజ్ఞప్తి**

**సూచికల ఏర్పాటు, జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలి**

**ములుగు, జనవరి 23, ప్రభాతవార్త :**
ములుగు మండలంలోని జంగాపల్లి వై జంక్షన్ వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతుండటంతో ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఓ వైపు 163 జాతీయ రహదారి కావడం, జంగాలపల్లి క్రాస్ ఉండటం, ఇక్కడే వై జంక్షన్ ఏర్పాటు ఉండటంతో వాహన చోదకులు అజాగ్రత్తల కారణంగా ప్రమాదలు జరుగుతున్నాయి. ప్రజల ప్రాణాల రక్షణకు నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలు ములుగు పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు. వివరాలలోకి వెళితే.., ములుగు నుండి ఏటూరునాగారం వైపు జాతీయ రహదారి పై నిత్యం వేల సంఖ్యలో వళ్తుంటాయి. గతంలో గోదావరి పై బ్రిడ్జి నిర్మాణం లేని రోజుల్లో వాహనాల రద్దీ అంతగా లేకుండే. ఏటూరునాగారం గోదావరి పై బ్రిడ్జి నిర్మాణం జరిగిన నాటి నుండి తెలంగాణ రాష్ట్రం, చత్తీష్ ఘడ్ రాష్ట్రాలకు అనుసంధానం ఏర్పడింది. దీనితో రెండు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్రకు, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని జిల్లాలలకు ములుగు జాతీయ 163 జాతీయ రహదారి వెంట వెళ్తున్నారు. అలాగే గోదావరి ఇసుక క్వారీల నుండి లారీలు ఇసుకను రవాణ చేసేందుకు వందలాది సంఖ్యలో పోతుంటాయి. ఇసుక లారీలు మితి మీరిన వేగంతో వెళ్తుండటంతో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. దీనికి తోడు ప్రతి రెండేళ్లకోసారి జరిగే మేడారం జాతర సందర్భంగా లక్షలాది వాహనాలు ఈ రహదారి వెంట వెళ్తుంటాయి. అలాగే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగాక ములుగు జిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలు డెవలప్ అయ్యాయి. బొగత, మల్లూరు లక్ష్మీనరసింహ స్వామి, మేడారం, లక్నవరం, రామప్పలను సందర్శించడానికి నిత్యం వేలాది మంది వస్తుంటారు. నిత్యం ఈ ప్రాంతాలకు వచ్చే ప్రజలు వివిధ రకాల వాహనాలపై వస్తుంటారు. జంగాలపల్లి జంక్షన్ నుండి రామప్పకు వెళ్తుండటం, వెంకటాపూర్ నుండి ములుగు వెళ్ళే వాహనాలు, వెంకటాపూర్ నుండి గోవిందరావుపేట, ఏటూరునాగారం మండలాల వైపు వెళ్లే వాహనాలు జంగాలపల్లి క్రాస్ వద్ద



ఉన్న రహదారుల వద్ద ఇష్టారీతిన ప్రయాణం చేయడంతో వాహనాలు ఒకదానికొకటి ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే ఈ ప్రాంతంలో ప్రజలు రోడ్ క్రాస్ చేస్తున్న సమయంలో వాహనాలు వేగంగా వచ్చి వారిని ఢీకొంటున్నాయి. ఈ ప్రాంతంలో ఎవరు ఎటుపోవలో సరైన సూచికలు లేకపోవడం, పాదచారులు రోడ్ క్రాస్ చేసేందుకు జీబ్రా క్రాసింగ్ లేకపోవడంతో ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ములుగు పోలీసులు స్పందించి ఈ ప్రాంతంలో తగిన ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మానవత్వం చాటుకున్న వెంకటాపూర్ పోలీసులు

**స్థానికులపై ఎస్సై చల్ల రాజు ఆగ్రహం**

**పోలీసు వాహనంలో గాయపడిన మహిళను**

**ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

**ములుగు, జనవరి 23, ప్రభాతవార్త :**
ప్రాణాపాయ స్థితిలో తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో ఉన్న వికలాంగురాలైన మహిళను వెంకటాపూర్ పోలీసులు యుద్ధ ప్రాతిపదికన చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. అంబులెన్స్ రావడం ఆలస్యం అవుతుండగా ఎస్సై చల్ల రాజు తన సిబ్బందితో కలిసి క్షతగాత్రురాలును తన వాహనంలో ఎక్కించుకొని ఆసుపత్రికి తీసుకుపోయారు. వివరాలలోకి వెళితే..,




వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో పొన్నం సారమ్మ అనే వికలాంగురాలును తన స్వంత అన్నే భూ తగదా కారణంగా గొడ్డలితో నరికాడు. కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుకున్న ఎస్సై తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని చూడగా రక్తపు మడుగులో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో కొన ఊపిరితో చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుంది. అప్పటికే స్థానికులు అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా అది రావడం ఆలస్యం కావడం తన వాహనంలో సారమ్మను ఎక్కించి ఆసుపత్రికి తరలించారు. సంఘటన జరిగి సుమారు 45 నిమిషాలు గడిచినప్పటికీ పోలీసులకు కనీస సమాచారం ఇవ్వకపోవగా బాధితురాలును ఆసుపత్రికి తరలిద్దాం సహాయం చేయండని కోరిన ఎవరు ముందుకు రాకపోవడంతో ఎస్సై స్థానికులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వయంగా తానే, తన సిబ్బందితో కలిసి గాయాలపాలైన సారమ్మను పోలీసు వాహనంలో ఎక్కించి ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. విధి నిర్వహణ తన బాధ్యత అయినప్పటికీ తీవ్రంగా గాయపడి కొన ఊపిరితో ఉన్న సారమ్మను బ్రతికించాలని ఆయన స్పందించిన తీరుపట్ల పలువురు అభినందించారు.

# గణిత వర్క్ బుక్స్ పంపిణీ చేసిన డీఎన్ఆర్

**చదువుకు పేదరికం అడ్డు రాదు**

**డిఎన్‌ట్రస్టు దొడ్డ ప్రతాప్ రెడ్డి**

**అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత**

**స్కూల్ అసిస్టెంట్ జనగాం బాబురావు**

**వెంకటాపూర్, జనవరి 23, ప్రభాతవార్త :**
డిఎన్ఆర్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు దొడ్డ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్, లక్ష్మీదేవిపేట, పాలంపేట, నల్లగుంట పాఠశాలల విద్యార్థులకు గణిత ప్రాక్టీస్ వర్క్ బుక్స్‌ను, పెన్సిల్, షార్పనర్, రబ్బర్ వంటి స్టేషనరీ సామాన్లను 6వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాకూడదని విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని వారు ఆకాంక్షించారు.



డిఎన్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా ములుగు మండలంలో చేసినటువంటి విద్య ప్రోత్సహకాల కార్యక్రమాలు ఇప్పటి నుండి వెంకటాపూర్ మండలంలో చేయనున్నట్లు తెలిపారు. వెంకటాపూర్ మండలానికి ఆహ్వానించిన జనగాం బాబురావు మాట్లాడుతూ డిఎన్ఆర్ ట్రస్టు సేవలు వెంకటాపూర్‌లో అందించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు టి. రాధిక, చంద్రశేఖర్, భాగ్యలక్ష్మీ, ప్రభాకర్, పాలంపేట మాజీ సర్పంచ్ ఆకిరెడ్డి రామ్మోహన్ రావు, కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## డీఈఓ ఆఫీస్‌లో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

**స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ**

**నేతాజీని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి**

**క్వాలిటీ కో ఆర్డినేటర్‌లు బద్ధం సుదర్శన్ రెడ్డి**

**అర్శం రాజు, గుల్లపల్లి సాంబయ్య, డిఎస్ఓ జయదేవ్**



**ములుగు, జనవరి 23, ప్రభాతవార్త :**
భారత స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మంగళవారం ఘనంగా నివాళులర్పిచడం జరిగింది. ఈ కార్యక్రమానికి క్వాలిటీ కో ఆర్డినేటర్‌లు అర్శం రాజు, గుల్లపల్లి సాంబయ్య, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, డీసీఈబీ సహాయ కార్యదర్శి విక్రమ్ రాజ్ హాజరైన సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జై హింద్ నినాదకర్త కేవలం అర్జీల ద్వారా మాత్రమే ఈ దేశానికి స్వాతంత్ర్యం రాదని, యుద్ధం ద్వారానే దేశానికి విముక్తి అని తెలిపారు. జర్మనీ, జపాన్ లాంటి విదేశాల వారితో కూడా కలిసి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విదేశాల్లో ఇండియన్ నేషనల్ ఆర్మీని స్థాపించి సైన్యాన్ని ఏర్పాటు చేసి, భారతదేశానికి సైనిక చర్య ద్వారా మాత్రమే దేశానికి స్వాతంత్ర్యం లభిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యాలయ సిబ్బంది కిరణ్, నరేష్, రమేష్, తిరుపతి, శ్రీను, రవీందర్, ఫిరోజ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సేవలు చిరస్మరణీయం

**సర్పంచ్ గరిగె లత నర్సింగరావు**

**ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న**



**ములుగు, జనవరి 23, ప్రభాతవార్త :**
భారతదేశం స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలు చిరస్మరణీయమని బరిగలాని పల్లె సర్పంచ్ గరిగె లత నర్సింగ రావు అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి పలువురు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు దేశ నాయకుల గురించి తెలుపడం అభినందనీయమని, ఉపాధ్యాయుల నిబద్ధతకు అద్దం పడుతుందని తెలిపారు. ఆజాద్ హిందు ఫౌజ్ స్థాపించి తెల్లోడి పాలిట సింహ స్వప్నమయ్యారని, నాకు రక్తాన్ని ఇవ్వండి మీకు స్వాతంత్ర్య ఇసానని నినదించిన గొప్ప వ్యక్తి, జయంతి కాని వర్ధం ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోరిక రతన్ సింగ్, మంద రాజు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీ ఎస్ఐ అనిల్‌పై కేసు నమోదు



ప్రభాతవార్త- బాలసముద్రం: కాకతీయ యూనివర్సిటీ ఎస్ఐ అనిల్‌పై కేసు నమోదు చేసినట్లు కేయూ పీఎసీలో బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మహిళా ఉద్యోగిపై ఎస్ఐ వేదింపులు గత అసెంబ్లీ ఎన్నికల్లో కాకతీయ యూనివర్సిటీ మహిళతో ఎస్ఐకి పరిచయం కాగా మహిళపై లైంగిక వేదింపుడుతున్నట్లు, విచారణ చేసి తనకు న్యాయం చేయాలని బాధిత మహిళ వేడుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

# అయోధ్యకు బిజెపి రైళ్లు.. నియోజకవర్గాల వారిగా తేదిలివే..

ప్రభాతవార్త- బాలసముద్రం: ఈనెల 29 నుంచి బిజెపి ఆధ్వర్యంలో అయోధ్యకు ప్రత్యేక రైళ్లు నడువనున్నాయి. జనవరి 29న సికింద్రాబాద్, 30న వరంగల్, 31న హైదరాబాద్, ఫిబ్రవరి 1 కరీంనగర్, 2న మల్కాజిగిరి, 3న ఖమ్మం, 5న చేవేళ్ల, 6న పెద్దపల్లి, 7న నిజామాబాద్, 8న ఆదిలాబాద్, 9న మహబూబ్నగర్, 10న మహబూబాబాద్, 11న మెదక్, 12న భువనగిరి, 13న కర్నూల్, 14న నల్గొండ, 15న జహీరాబాద్ నుంచి భక్తులను తీసుకెళ్లనున్నారు.

# గ్రామీణ కబడ్డీ క్రీడా పోటీలు

పర్వతగిరి, జనవరి 23, ప్రభాతవార్త

మండలంలోని జమాల్‌పురం గ్రామంలో ఈ నెల 26, 27, 28వ తేదిల్లో శ్రీఆనంద్ మోజెస్(కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు) సహకారంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్ను కనుకయ్య, జమాల్‌పురం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించబడునట్లు వారు తెలిపారు. మొదటి బహుమతిగా 11016, రెండవ బహుమతిగా 9016, మూడవ బహుమతిగా 7016, నాలుగవ బహుమతిగా 5016లను అందించనున్నట్లు వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన గ్రామాల్లోని క్రీడాకారులకు మాత్రమేనని తమ ఆధార్‌కార్డుతో ఎలాంటి ఎంట్రీ ఫీజు లేకుండా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

# ఎక్సైజ్ పోలీసుల ఛేజింగ్.. గంజాయి పట్టివేత..?

## కారులో గంజాయా..! ఛేజింగ్‌లో బొల్తాపడ్డకారు తొర్రూరు ఎక్సైజ్ కార్యాలయానికి తరలింపా..?



నెల్లికుదురు, జనవరి 23, ప్రభాతవార్త

జిల్లా కేంద్రం మహబాబాద్‌ను ఎక్సైజ్ పోలీసులు,ఓ అనుమాన స్పదంగా ఉన్న కారును పట్టుకోవాలనే అనే లక్ష్యంతో,మహబాద్ నుండి నెల్లికుదురు రోడ్డువైపుగా వస్తున్న సంబందిత కారును ఎక్సైజ్ పోలీసులు తన వాహానంతో ఛేజింగ్ చేస్తున్న క్రమంలో మండలంలోని బంజర స్టేజీ పరిసరాల్లోకి వచ్చాక అదుపుతప్పిన కారు రోడ్డుపక్కకు దూసుకెళ్ళి పల్టికొట్టిందని విశ్వసనీయ సమాచారం.ఈ క్రమంలో పల్టికొట్టినకారును సదరు తొర్రూరు ఎక్సైజ్ పోలీసులు,కొంతమంది బాటసారుల సహాయంతో పల్టికొట్టిన కారునులేపి,సరిచేసి తీసుకెళ్ళినట్లు సమాచారం,కాగ పల్టికొట్టిన కారులో గంజాయి ఉందా?..ఉంటే ఎంత పెద్దమెత్తంలో ఉంది...ఎన్ని లక్షల విలువైన గంజాయి ఉంది...గంజాయి తరలిస్తున్నది ఎవ్వరు ?...అనే పలు ఆసక్తికరమైన అంశాలు తెలియాల్సి ఉందని మండలంలో చర్చనీయాంశంగా మారింది.

# వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు



హసన్ పర్తి, ప్రభాతవార్త: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి మండల కేంద్రంలో 2024 వార్త క్యాలెండర్ స్థానిక కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమీజ జడ్పిటీసీ పోతరాజు శ్యామల ప్రభాకర్, వింజమూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వార్త దినపత్రిక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒక వినూతన్నమైన సంచలన వార్తలతో ప్రజల అభిమానాన్ని చురగొన్నదని కొనియాడారు. నేడు సైతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఏ రాజకీయ పార్టీలకు వత్తాసు పలకకుండా ప్రజా సమస్యలే ఎజెండా అంశాలుగా వ్రాస్తూ, ప్రజల చేతిలో వజ్రాయుధంగా పనిచేస్తుందని తెలిపారు. మాజీ సర్పంచ్ పుల్లా రవీందర్ , ఎర్రగట్టు గుట్ట దేవస్థానం మాజీ చైర్మన్ జన్ను రవీందర్, డివిజన్ మాజీ అధ్యక్షుడు వెంకటస్వామి, కొడల మురళి, వేల్పుల సంపతన, ముస్తాక్, మైకెల్ పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాల బోధనేతర సిబ్బంది నూతన కార్యవర్గం



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 23 ప్రభాతవార్త : హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ (ఎన్జీవో) నాల్గవ తరగతి ఉద్యోగ సంఘానికి మంగళవారం జరిగిన ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థుల వివరాలు.. అధ్యక్షులుగా భూక్యరాజు, ఉపాధ్యక్షులుగా ఎ.కార్తిక్, ప్రధాన కార్యదర్శిగా పి.సుశీల్, జాయింట్ సెక్రటరీగా ఎండి.నిజాముద్దీన్, ఆర్గనైజింగ్ జాయింట్ సెక్రటరీగా ఎస్.ఐలయ్య, రిక్రియేషన్ ట్రెజరర్‌గా ఈ.రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యబన్న ఐలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వీరు ఈ పదవిలో 2026వరకు కొనసాగుతారని అన్నారు. కొత్తగా ఎన్నికైన బోధనేతర ఇబ్బంది కార్యవర్గానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, సహాయక కార్యదర్శి సరళదేవి, కళాశాల బోధన బోధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

# సమైక్య భావన అవసరమైన తరుణం




ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 23 ప్రభాతవార్త : సమైక్య భావన అవసరమైన తరుణం అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ బోటనీ విభాగం సెమినార్‌లో వరంగల్ శాంతి సంఘం ఆధ్వర్యంలో సంస్థ ఇన్‌చార్జి అధ్యక్షులు ఆచార్య మహ్మద్ ముస్తఫా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. శాంతి, సామరస్యం, సమైఖ్య భావన గొప్పదని అన్నారు. సాహిత్యం, సంస్కృతి అంశాలపై నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఫిలిప్స్ లాజరస్, సర్దార్ దర్శన్‌సింగ్, మైనార్టీ కమిషన్ సభ్యులు కౌసర్ ఫారూకి, రాజ్ మహమ్మద్, నసీరుద్దీన్, సర్వరాజుద్దీన్ పాల్గొన్నారు.

# కేయూలో క్రాస్ కంట్రీ చాంపియన్ షిప్‌పోటీలు



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 23 ప్రభాతవార్త : కేయూ స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో 2023-24విద్యాసంవత్సరం ఇంటర్ కాలేజీయేట్ క్రాస్ కంట్రీ చాంపియన్‌షిప్ మంగళవారం ఉదయం విశ్వవిద్యాలయంలో జెండా ఊపి వీసీ ఆచార్య టి.రమేష్ ప్రారంభించినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి పి.శ్రీనివాసరావు తెలిపారు. పురుషుల క్రాస్ కంట్రీ విన్నర్ చాంపియన్ షిప్‌ను హన్మకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కైవసం చేసుకుందని, రన్నర్‌గా ఖమ్మం విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల కైవసం చేసుకుందని, మహిళా క్రాస్ కంట్రీ విన్నర్ ఛాంపియన్ షిప్‌ను విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల కైవసం చేసుకుందని, రన్నర్‌గా టీటీడబ్ల్యుఆర్‌డీసీ(మహిళా) ఉట్నూరు కళాశాల కైవసం చేసుకుందని ఆచార్య శ్రీనివాసరావు తెలిపారు. డాక్టర్ పి.భాస్కర్, డాక్టర్ ఎటీబీటీ ప్రసాద్, డా.సావిత్రి, డా.జెత్య,జె.ఉపేందర్, పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలి

– వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త- సుబేదారి: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్సీసీ10(టీ) బీఎన్ ఎల్‌బీసీ వరంగల్ ఆధ్వర్యంలో లాల్‌బహదూర్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఎంఎలోని పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కు మన హక్కు అని ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని, ఓటు పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రత్యేకతను వివరించాలని అన్నారు.

# ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# క్రీడలతో మానసికోల్లాసం

## వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం



వెంకటాపూర్, జనవరి 23, ప్రభాతవార్త : క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని వెంకటాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం అన్నారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం విద్యార్థులకు క్రీడలలో పోటీలను నిర్వహించారు. ఈ క్రీడలను స్థానిక ప్రధానోపాధ్యాయులు సలేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఆటలలో కూడా నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఒదెలు వేణు గోపాల్, నూనె ప్రవీణ, అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, కొంపల్లి జమున, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి

## వెంకట్‌ను కలిసిన ములుగు జిల్లా అధ్యక్షులు కోటి



ములుగు, జనవరి 23, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ఆదేశం మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ బల్మూరి వెంకట్ ను ములుగు జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు మామిడిశెట్టి కోటి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపి శాలువ కప్పి సన్మానించారు.

# మహిళా అదృశ్యం పోలీసులకు ఫిర్యాదు



నల్లబెల్లి, జనవరి 23, ప్రభాతవార్త

గత మూడు రోజులు క్రితం ఓ మహిళా ఇంటి నుండి బయటికి వెళ్లి అదృశ్యం కావడంతో పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం బజ్జుతండా శివారు చిన్నతండా గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ నైనాల నగేష్‌కథనం ప్రకారం చిన్నతండా గ్రామానికి చెందిన లునావత్ శాంత(40) అనే మహిళా కుటుంబ సమస్యల కారణంగా భర్తతో గొడవపెట్టుకొని ఈ నెల 20న తన పుట్టింటికి వెళ్లింది. అదే రోజు రాత్రి 8గంటలకు అక్కడి నుండి వెళ్లి మళ్లీ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బందువుల ఇండ్లలో తెలిసిన వారి ఇండ్లలో వెతికినా ఆచూకి దొరకక పోవడంతో శాంత తల్లి బానోతు వీరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ పేర్కొన్నారు.

# అనారోగ్యా బాధితునికి పరామర్శ



పర్వతగిరి, జనవరి 23, ప్రభాతవార్త

నారాయణపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కందికట్ల అశోక్ ఆరోగ్య రిత్యా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మండల పార్టీ అధ్య క్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్, వడ్లకొండ ఎంపిటిసి అత్తి రేవతి కుమార్ వారితో పాటు అన్నారం పెద్ద తండా బూత్ కన్వీనర్ మోహన్ నాయక్ కందికట్ల స్మైలాబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాస్పిటల్‌కి వెళ్లి అశోక్‌ను పరామర్శించడంతో పాటు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకొని మనోధైర్యాన్ని నింపారు. కాంగ్రెస్ పార్టీకి సేవ చేసినటువంటి కార్యకర్తలను పార్టీ ఎన్నడూ వినకూడదు ఎల్లవేళలా అండదండగా ఉంటుందని చెప్పారు. అంతేకాకుండా డాక్టర్‌తో కూడా మాట్లాడి చికిత్స విషయంలో పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

**-కాంగ్రెస్‌తోనే రైతులకు సరైన న్యాయం**
**-ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

కురవి,జనవరి23,ప్రభాతవార్త

కాంగ్రెస్‌ది రైతు ప్రభుత్వం అని ప్రతి ఒక్క రైతును ఆదుకుంటామని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని బలపాల గ్రామంలో మిర్చి కళ్లాల వద్దకు వెళ్లి రైతులను మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కాంగ్రెస్ నాయకత్వంలోనే సంతోషంగా ఉన్నారని గత ప్రభు త్వంలో దోపిడికి గురయ్యారన్నారు. రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర అందు తుందని నిచ్చితంగా పంటలు పండించు కోవాల న్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామి త్వరలోనే నెరవేరబోతుందని వాటిని రైతు లందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఈసారి గెలిచుంటే ప్రజల ఆస్తులన్ని అమ్మె సుకునే వారని ఆరో పించారు. అధి కారం పోయిందనే అస హనంలో మాయ మాటలు చెప్పి ప్రజలను రెచ్చ గొట్టాలని చూస్తున్నారని ప్రజలు, కాంగ్రెస్ నాయ కులు సమ న్వయంతో ఉండాల న్నారు. త్వరలోనే ఇచ్చిన హామిలన్ని నెరవేరు తాయని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఇరువై సంవత్సరాలు మన ప్రభుత్వమే ఉంటుం దని కష్టపడిన ప్రతి ఒక్కరికి మంచి అవకాశాలు వస్తాయ న్నారు. అనంతరం ఆలయాన్ని సంద ర్శించి ప్రత్యేక పూజలు చేశారు.



**పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి:**

బలపాల శివారు లింగ్యతండాలో గత ప్రభు త్వం అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు కేటా యించి వాటికి హద్దులు చూపించలేదని ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకత్వంలో అట్టి భూములకు హద్దులు చూపించి ఇవ్వాలని గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోతు కిషన్‌నాయక్ ఆధ్వ ర్యంలో నాయకులు మాలోతు రమేష్‌నాయక్, మాలోతు బాలకృష్ణనాయక్, స్వామినాయక్, సురేష్ నాయక్, లచ్చిరాం తదితరులు ఎమ్మెల్యే రామచంద్రు నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రరావు, నాయకులు నారాయణ రాజేంద్రకుమార్, బాదావత్ రామునాయక్, నాగేశ్వ ర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, మోహన్‌రావు, విశ్వ నాథం, వీరన్న, బలపాల కాంగ్రెస్ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లా కలెక్టరేట్‌లో ఈనెల 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించా లని, అందుకు అవసరమైన ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో



గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబ ంధిత శాఖ అధికారులతో డీసీపీ సీతారామ్, అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పర్మర్ పింకేశ్‌కు మార్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ముందస్తు సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ భావం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని, అందుకు అవస రమైన అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వ యంతో చేయాల్సిందిగా సూచించారు. గణతంత్ర దినోత్సవం రోజున జాతీయ పతాకా విష్కరణలో జిల్లా అధికారులతోపాటు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొనే విధంగా శాఖల అధికారులు ఆదేశాలు జారీచేయాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే కలెక్టరేట్ జాతీయ జెండా ఆవిష్కరణ పరిసర ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గణతంత్ర దినోత్సవం వేడుకలలో వివిధ శాఖల తరుపున స్టాల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రముఖులకు, పుర ప్రము ఖులకు, అతిథులకు గణతంత్ర దినో త్సవ ఆహ్వానపత్రాలను అందచేయాలని అధి కారులకు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించే కార్య క్రమాలను రెవెన్యూశాఖ పర్యవేక్షించా లన్నారు. జిల్లా ప్రగతిపై రూపొ ందించే సందేశం కాపీల తయారు ఏర్పాట్లను సీపీవో చూడాల్సిందిగా కలెక్టర్ పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య



శిబిరాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. గణతంత్ర వేడుకల్లో విద్యుత్‌సరఫరాకు ఎలాంటి అంత రాయం, ఆటంకం లేకుండా నిరంతరం సరఫరా చేసే విధంగా విద్యుత్‌శాఖ అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎలాంటి ఇబ్బం దులు, పొరపాట్లు జరగకుండా సంబంధిత శాఖల అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేసు కోవాలని కార్యక్రమం విజయవంతమయ్యేలా అందరి సహకారంతో పనిచేయాల్సిందిగా కలెక్టర్ స్పష్టం చేశారు. ముందస్తుగా ఫైర్ ఇంజన్ సిద్ధంగా ఉండాలని, మంచినీటి వసతులు కల్పించా లని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

**-ఓటుహక్కు ప్రాముఖ్యతపై యువతకు అవగాహ కల్పించాలి..:**

ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీ క్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ శివ లింగయ్య మాట్లాడుతూ ఓటుహక్కు ప్రాము ఖ్యతపై యువతీ యువతులకు అవగాహన కల్పించే విధంగా చూడాలని, ఈకార్యక్రమానికి 18 సంవత్సరాలు నిండి ఓటుహక్కును పొందిన నూతన ఓటర్లను, దివ్యాంగులను, జిల్లాలో ఇప్పటికే ఓటుహక్కు పొందిన ట్రాన్స్‌జెండర్లను, వంద సంవత్సరాలు నిండిన సీనియర్ సిటి జన్స్‌ను పాల్గొనే విధంగా చూడాలని, ర్యాలీ, మానవ హారాలు, ఓటుహక్కుపై ప్రతిజ్ఞ వంటి కార్యక్ర మాల నిర్వహణకు ప్రణాళికలు రూపొం దించుకుని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో విద్యుత్‌శాఖ ఎస్ఈ టి.వేణుమాధవ్, కలెక్టరేట్ ఏవో రవీందర్, సీపీఓ ఎస్‌కె.ఇస్మాయిల్,డీఈవో కె.రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి, ఎక్సైజ్‌శాఖ పర్యవేక్షకురాలు కృష్ణవేణి, డీసీహెచ్ఎస్ కోఆర్డినేటర్ డా.సుగుణా కర్‌రాజు, ఆర్టీసీ డీఎం జ్యోత్స్న, మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ చంద్రమౌళి, బీసీవెల్ఫేర్ అధికారి రవీందర్, జిల్లా ఉద్యానవన హార్టికల్చర్ అధికారి కెఆర్.లత, జిల్లా సంక్షేమ అధికారి కె.జయంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఫుట్‌పాత్‌పై వాహనాల పార్కింగ్

**-ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు**
**-పట్టించుకోని అధికారులు**

పరకాల- ప్రభాతవార్త:



పరకాల పట్టనంలో ఫుట్‌పాత్‌పైనే ద్విచక్ర వాహనదారులు తమ వాహ నాలను ఇష్టాను సారంగా పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ప్రయా ణికులు తీవ్ర ఇబ్బం దులు ఎదు ర్కొంటు న్నారు. ప్రధాన రహదారి కావడంతో గంటల వ్యవధిలో వందల వాహనాలు రాకపోకలు సాగించే రహదారి పక్కనే ద్విచక్ర వాహనాలను నిలిపి ఉంచడంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా పరకాల- హుసురాబాద్ రోడ్డులో చిరు వ్యాపారులు చిన్న, చిన్న దుకాణాలు ఏర్పాట్లు చేసుకొని వ్యాపారాలు సాగిస్తుండటం, మరోవైపు ద్విచక్ర వాహనదారులు ఫుట్‌పాత్ ఏరియాలో వామనాలు నిలిపి ఉంచుతుండటంతో తరుచూ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అధికారులు, పోలీస్ ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఫుట్‌పాత్ స్థలాల్లో వాహనాలు నిలపకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

# వేం నరేందర్‌రెడ్డిని కలసిన ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు

మహబూబాబాద్,జనవరి23,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునిగా నియామకమైన మహబూ బాబాద్ మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డిని మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డిలు మంగళవారం హైద్రాబాద్‌లోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. వారి వెంట నాయకులు సత్యపాల్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, మిట్టకంటి రాంరెడ్డి, అంబటి మహేందర్‌రెడ్డి, చిట్టెం వెంకన్న, కాసం లక్ష్మారెడ్డి, మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలి

ప్రభాతవార్త-బాలసముద్రం:


హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో జరిగే టిపిసిసి రాష్ట్రస్థాయి సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదిన హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో మధ్యాహ్నం 2గంటలకు టిపిసిసి రాష్ట్ర స్థాయి సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగే సదస్సుకు ముఖ్య అతిథిగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్‌ఖార్గే, టిపిసిసి నాయకులు పాల్గొన్నారు. ఈ సదస్సులో ప్రతి నియోజకవర్గం నుండి కార్పొరేటర్లు, మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, జిల్లా నుండి ప్రాతినిధ్యం వహి స్తున్న టిపిసిసి నాయకులు ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేయా లని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ఒక ప్రకటణలో తెలిపారు.



# విద్యార్థులకు స్టడిమెటీరియల్ పంపిణీ

సీరోలు,జనవరి23,ప్రభాతవార్త

మండలంలోని కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గిరిజన సామాజిక చైతన్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ తన కూతురు జ్ఞాపకార్థం అందించిన స్టడిమెటీరియల్‌ను ప్రభుత్వ విప్ రామచందర్‌నాయక్, తీన్మార్ మల్లన్నలు మంగళవారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. వాటితో పాటు మహనీయుల జీవిత చరిత్రల పుస్తకాలను కూడా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుగులోతు కిషన్‌నాయక్ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉంటూ సామాజిక సేవలు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. అదేవిధంగా మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలను కూడా అందజేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. అంబేద్కర్, పూలే స్ఫూర్తితో విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాల న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం ఇస్లావత్ లచ్చిరాం, గ్రామ సర్పంచ్ యానాల గంగాధర్‌రెడ్డి, ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ల పీరయ్య, కొప్పుల రమేష్, గ్రామస్థులు వెంకన్న, కృష్ణారెడ్డి, వేణు, మల్సూర్, మంగిలాల్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎన్డీఆర్ఎఫ్ సేవలు ఎంతో గొప్పవి

**- జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీ**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

ప్రకృతి విపత్తులు, అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడటంలో ఎన్డీఆర్ఎఫ్ సేవలు ఎంతో గొప్పవని, నిజంగా అభినందనీయమని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణంలో జాతీయ విపత్తు స్పందన దళం(నేషనల్ డిజార్టర్ రెస్పాన్స్ ఫోర్స్) హైదరాబాద్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం మాక్ డ్రిల్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా రేడియేషన్ ప్రమాదాలు సంభవించినప్పుడు ఎన్‌డిఆర్ఎఫ్ బృందం ఏ విధంగా రక్షిస్తారనే వివరాలను ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ గౌతమ్‌కుమార్ వివరించారు. రేడియేషన్ ప్రమాదం సంభవించిన ప్రాంతంలో వ్యాప్తిని అరికట్టేందుకు ఎన్డీఆర్ఎఫ్



బృందం ప్రత్యేకమైన దుస్తులు, మాస్కులు ధరించి రక్షణ చర్యలు చేపడుతారనే విషయాలను ప్రత్యక్షంగా ఎన్టీఆర్ఎఫ్ బృందం మాక్ డ్రిల్ ద్వారా వివరించారు. రేడియేషన్ ప్రమాదం సంభవించిన ప్రాంతంలో బాధితులను అంబులెన్స్ ద్వారా ఏ విధంగా తరలిస్తారో ప్రత్యేకంగా ప్రదర్శన చేశారు. ఫైరింజన్ ద్వారా ప్రమాద ప్రాంతంలో ఏ విధమైన చర్యలు చేపడుతారనే విషయాన్ని డెమో ద్వారా తెలియజేశారు.

అనంతరం హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ మహేం దర్‌జీ మాట్లాడుతూ విపత్తుల సంబంధించిన ప్రాంతంలో తక్కువ సమయంలో విపత్కర పరిస్థితులను అదుపులోకి తెచ్చేందుకు ప్రజల ప్రాణాలను కాపాడటంలో ఎన్డీఆర్ఎఫ్ బృందం సేవలు ఉన్నతమైనవి అన్నారు. ఈ సందర్భంగా ఎన్డిఆర్ఎఫ్ డిప్యూటి కమాండెంట్ దామో దర్‌సింగ్ మాట్లాడుతూ కెమికల్ రేడియేషన్ ప్రమాదాలు సంభవించినప్పుడు ఎన్డీఆర్ఎఫ్ బృందం ఏ విధంగా రక్షణ చర్యలు చేపడుతుందనే విషయాన్ని మాక్ డ్రిల్ ద్వారా వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో వై.వి.గణేష్, డిఎం హెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి ఎం.భగవాన్‌రెడ్డి, సహాయ జిల్లా అగ్ని మాపక అధికారి కే.జయపాల్‌రెడ్డి, ఫైర్ ఆఫీసర్ ఎ.నాగరాజు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వివాదాల్లో కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం

**తాత్కలిక సెక్యూరిటీ గార్డు కాస్తా క్లర్కు విధులు**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**గత డిసి నుంచి ఇప్పటి డిసి వరకు గప్‌చుప్**

*పోచమ్మ మైదాన్, జనవరి 23, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయం గత కొన్ని సంవత్సరాలుగా పలు వివాదాలకు కేరాఫ్‌గా మారింది. ఈ కార్యాలయంలో ప్రత్యేకంగా అధికారుల నుండి సిబ్బంది వరకు ప్రజలకు ప్రయోజనం ఉందా అనే ప్రశ్నకు ఆ కార్యాలయంలోని వారే సమాధానం చెప్పుకో లేని పరిస్థితి నెలకొంది. గత కొంతకాలంగా ఈ కార్యాలయం ఎన్నో వివాదాలకు కేరాఫ్‌గా నిలిచింది. అధికారులు మారినా సిబ్బందిలో మార్పు ఉండదని, సర్కిల్ కార్యాలయ అధికారి ఆదేశాలు తు.చ తప్పకుండా పాటించకపోవడమే సిబ్బందికి నైజంగా మారిందనే గుసగుసలు కార్యాలయంలోనే కాకుండా ఆ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న బాధితుల మధ్య బహిరంగంగా వినబడుతుంటాయి. దీనికి కారణం వారి మధ్య సమన్వయ లోపం అంతేకాకుండా కార్యాలయ అధికారి సిబ్బందికి ఆదేశాలు జారీ చేయగానే ఆ ఆదేశాలు వెంటనే బల్దియాలోని ఓ ఉన్నతాధికారి చెవికి చేరుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక అంతే.. ఆ పని జరగదు. దీనికి కారణం అధికారులు, సిబ్బంది మధ్య సమన్వయ లోపంతో పాటు కాసులు ఇస్తేనే కామ్ బరాబర్ హోత అనే విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి. చివరకు అధికారి కుడా తప్పని పరిస్థితుల్లో గోప్యంగా వారి బాటలో నడవాల్సిందే. ఈ క్రమంలోనే కార్యాలయంలో మరో కొత్త వివాదం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వరంగల్ బల్దియా కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయంలో ఒప్పంద సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహించాల్సిన ఓ ఉద్యోగి ఆ విధులు పక్కన పెట్టి దాదాపు నాలుగు సంవత్సరాలపై నుంచి క్లర్క్‌గా బాధ్యతలు చేపట్టడం ద్వారా కొత్త వివాదానికి దారి తీసింది. ముఖ్యంగా బల్దియాకు సంబంధించిన అంతర్గత విషయాలే కాకుండా క్లర్క్‌కి సంబంధించిన యూజర్ ఐడి పాస్‌వర్డ్ వాడుతున్న ఈ తాత్కలిక సెక్యూరిటీ గార్డు తన బాధ్యతను దుర్వినియోగం చేసే అవకాశం ఇన్ని సంవత్సరాలలో లేకపోలేదు. కార్యాలయానికి ఏ కొత్త అధికారి వచ్చినా వారికి పని చేయడం ఆ తాత్కలిక సెక్యూరిటీ గార్డు ఉద్యోగికి పరిపాటిగా మారింది. అంతేకాకుండా కంప్యూటర్‌పై క్లర్క్‌గా విధులు నిర్వహిస్తున్న సదరు సెక్యూరిటీ గార్డు ఏ




సెక్షన్ దస్త్రాలు అయిన ఫార్వర్డు చేస్తూ విధులు నిర్వహిస్తున్నాడు. అసలు బల్దియాలో తాత్కలిక ఉద్యోగులు, సిబ్బంది ఏ విధి నిర్వహణ నియామకంపై నియమితులయ్యారో? అసలు ఏ ఉద్యోగి ఏ విధుల్లో ఉన్నాడో ఎందరు విధి నిర్వహణలో ఉన్నారనేది కొన్ని ఏండ్లుగా సమాధానం లేని ప్రశ్నగా మిగిలిపోయింది. కొంతమంది తాత్కలిక ఉద్యోగులు, సిబ్బంది అధికారులను బుట్టలో వేసుకుని వారికి చేదోడు వాదోడుగా ఉంటూ చెప్పిన పనులన్నీ చేస్తూ బల్దియా కార్యాలయాల్లో ప్రస్తుతం దర్జా ఉద్యోగం చేస్తున్నారని బల్దియా మొత్తం కోడై కూస్తుంది. దీనికి కారణం ఉన్నతాధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్ల చిలికి చిలికి గాలి వానగా మారింది. ముఖ్యంగా బల్దియాలోని పలు విభాగాల్లో ఉద్యోగుల కొరతతో పాటు సిబ్బంది కొరత కూడా తీవ్రంగా ఉందని ప్రతిసారి అధికారులు చెపుతున్న మాట.

# గ్రామ సీమల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-కొత్తపేటలో నూతన గ్రామ పంచాయతీ భవన ప్రారంభం**

*చిట్యాల, జనవరి 23, ప్రభాతవార్త*

జాతిపీత మహత్మాగాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్య స్థాపనకు ప్రభుత్వం కృసి చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని కొత్తపేట గ్రామంలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ గజ్జి రవి అధ్యక్షతన జరిగిన సమా వేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే హాజరై





మాట్లా డారు. గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణం, సైడ్ కాలువలు నిర్మించడం జరుగు తుందని పేర్కొన్నారు. తాగు, సాగునీటికి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. జడల్‌పేట నుండి స్మశాన వాటిక వరకు రూ.10లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అలాగే గ్రామంలో హనుమాన్ దేవాలయం నుండి నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణం కోసం తనసొంత నిధుల నుండి రూ.కోటి నిధులను కేటాయిస్తానని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. 6గ్యారంటీల పథ కాలను అర్హులైన ప్రజలందరికీ పార్టీలకు అతీ తంగా అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో డిపిఓ ఆశాలత, జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఆర్ ఈఈ దిలీప్, ఏఈ రవి కుమార్, ఎంపిడిఓ రామయ్య, వైస్ ఎంపిపి రాంబాబు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ దొడ్డే శంకర్, పంచాయతీ కార్యదర్శి అనిత, వార్డు సభ్యులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

# నేతాజీ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తాం-వినయ్ భాస్కర్

*ప్రభాతవార్త-సుబేదారి:*



నేతాజీ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తామని,గొప్ప స్వతంత్ర సమర యోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ అని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అన్నారు.బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా కార్యాలయంలో నేతాజీ జయంతి వేడుకలను నిర్వహించారు.సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతాజీ జీవిత చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.స్వతంత్ర పోరాటంలో నేతాజీ అనుసరించిన పంథ ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, పశ్చిమ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, సూరసి కృష్ణ, మహేష్, పోలపల్లి రామ్మూర్తి, చాగంటి రమేష్, మాడిశెట్టి వరుణ్, నెల్లుట్ల సారంగం పాల్గొన్నారు.

# వాహన నిబంధనలను పాటించాలి

**-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**

**-కాటారంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన ర్యాలీ**

*కాటారం, జనవరి 23, ప్రభాతవార్త*



మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం కాటారం ఎస్సై మ్యాక అభినవ్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ నుండి ప్రధానకూడలి వరకు వాహన డ్రైవర్‌లకు, ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి హజరై మాట్లాడారు. అతివేగంగా వాహనాలను నడుపరాదన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే ప్రమాదాల భారిన పడతా రన్నారు. రాంగ్‌రూట్‌లో వాహనాలు నడుపొద్దని అన్నారు. త్రిబుల్ రైడింగ్ చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాన్ని నడపాలని అన్నారు. ప్రాణాలు విలువైనవని, జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణించాలన్నారు. వాహనాలను అడ్డదిడ్డంగా నడుపుతూ ఎదుటివారి ప్రాణాలను తీయద్దన్నారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆత్మీ సన్మాన సభను విజయవంతం చేయాలి

**-జిల్లా ఆల్ ఫెన్షనర్స్ అధ్యక్షుడు బోనాల రాజమౌళి**

*గణపురం, జనవరి 23, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో నేడు నిర్వహించే ఎమ్మెల్యే ఆత్మీయ సన్మాన సభను విజయవంతం చేయాలని జిల్లా ఆల్ ఫెన్షనర్స్ అధ్యక్షుడు బోనాల రాజమౌళి అన్నారు. బుధవారం సాయంత్రం తెలంగాణ ఆల్ ఫెన్షనర్స్ అసోసియేషన్స్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పాత కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ఆత్మీయ సన్మానసభకు జిల్లా ఆల్ ఫెన్షనర్స్ అండ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఎమ్మెల్యే అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## జనగామ వార్త

# ఈఎస్ఎంఎస్‌పై అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా కలెక్టర్**

**సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఈఎస్ఎంఎస్‌పై అధికారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జరిగిన ఈఎస్ఎంఎస్‌పై ఆన్‌లైన్ శిక్షణకు సంబంధించి ఎలక్షన్ కమిషన్ న్యూఢిల్లీ కార్యాలయం నుంచి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. దీనిపై జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడారు. అందరు ఎంసీసీ నోడల్ అధికారులు, ఐటీ, ఎక్సైజ్, కమర్షియల్ ట్యాక్స్ అధికారులు, బ్యాంకర్లు, ఎస్ఎస్టీలు, ఎఫ్ఎస్టీలు తప్పనిసరిగా ఈఎస్ఎంఎస్ ఆప్‌ను చరవాణిలో



ఇన్‌స్టాల్ చేసుకోవాలని ఆదేశించారు. ఎలక్షన్ సమయంలో స్వాధీనం చేసుకున్న డబ్బులు ఆటోమెటిక్‌గా ఆప్‌లో అప్‌డేట్ అవుతుందని తెలిపారు. ఈ ఆప్‌తో నకిలీ సమాచారాన్ని తొలగించొచ్చన్నారు. అదేవిధంగా సరైన సమాచారం అందుబాటులో ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్, జడ్పీసీఈవో అనిల్‌కుమార్, ఏవో రవీందర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదుకోసం ఎన్నికల నిబంధనల ప్రకారం జిల్లా వ్యాప్తంగా ఓటరు నమోదుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ రెవెన్యూ డివిజనల్ అధికారులు, జిల్లాలోని తహసీల్దార్లతో స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు నమోదు, ప్రభుత్వ భూముల సంరక్షణ తదితర పరిపాలనకు సంబంధించి పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదుకోసం ఎన్నికల నిబంధనల ప్రకారం జిల్లా వ్యాప్తంగా ఓటరు నమోదుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, జిల్లాలోని తహసీల్దార్లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రవీందర్, సూపరింటెండెంట్ మన్సూరి తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

*పాలకుర్తి, జనవరి 23 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డికి పుష్పగుచ్ఛం చేతికి అందించి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఎంపీడీవో అశోక్‌కుమార్, తహసీల్దార్ వెంకటేశం, ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కురి శ్రీనివాసరావు,జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.మదార్, సర్పంచ్ యాకాంతరావు పాల్గొన్నారు.

## టీఎస్ యుటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

*పాలకుర్తి, జనవరి 23 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యొక్క 2024సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను పాలకుర్తి గెజిటెడ్ హెచ్ఎం శోభారాణి ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి జనగామ జిల్లా టీఎస్ యుటీఎఫ్ ఉపాధ్యక్షురాలు హేమలత హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర సీఎం చొరవచూపి పరిష్కార మార్గం త్వరగా చూపాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, టీఎస్‌యుటీఎఫ్ మండల అధ్యక్షులు వీరమల్ల బాబయ్య, ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్, ఆడిట్ కమిటీ సభ్యుడు తోట వెంకట్, ఉపాధ్యక్షురాలు ఆర్.సరస్వతి, వై.విజయరాణి, సునీత, రమేష్, సుఖేందర్, రాంప్రసాద్, అశోక్, ఉప్పలయ్య, నాగయ్య, గుగులోతు బలరాం, తమ్మి మధు, శౌరీ పాల్గొన్నారు.

## వినియోగదారుల సమస్యలకు సీజీఆర్‌ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*దేవరుప్పుల, జనవరి 23 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్-1)కు ముఖ్య అతిథిగా చైర్‌పర్సన్ కె.తిరుమల్‌రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నిర్వహించిన సదస్సులో 12దరఖాస్తులు అందాయని, విద్యుత్ వినియోగదారులు ఒక్కరూపాయి ఖర్చుపెట్టకుండా మొబైల్ నుంచి వాట్సప్, ఆన్‌లైన్, ఈమెయిల్ ద్వారా గాని సమస్యలను విద్యుత్ అధికారులకు పంపిస్తే ఆసమస్యలను రిజిష్టర్ చేసి వెంటనే పరిష్కరిస్తామని, మొబైల్ లేని వారు రిజిష్టర్ పోస్టు ద్వారా కూడా మీ సమస్యలను తెలుపవచ్చని లేనిచో విద్యుత్ అధికారులు ఏర్పరిచిన సమావేశాల్లో నేరుగా సమస్యలను తెలుపవచ్చన్నారు. ఫైనాన్స్ మెంబర్ చంద్రదాస్, టెక్నికల్ మెంబర్ నరేందర్, ఏడి అనిల్, సీఎస్ వేణు, ఏఈలు సుధాకర్, రాజవర్ధన్, శంకరయ్య, కరెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

*దేవరుప్పుల, జనవరి 23 ప్రభాతవార్త :*

రాజ్యాంగంపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నల్లార్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ కృష్ణదేవరావు అన్నారు. మంగళవారం దేవరుప్పుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రాపోలు ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన భారత రాజ్యాంగం అంశంపై విస్తరణ ఉపన్యాసం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహనతోపాటు నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ఏమాత్రం తప్పిదాలు చేసినా జీవితం వ్యర్థమవుతుందని, ఇందిరగాంధీ హయాంలో ఎమర్జెన్సీ విధించిన విషయాన్ని ఈసందర్భంగా ఆయన ప్రస్తావించి విద్యార్థులు న్యాయశాస్త్రం అభ్యసించే దిశగా ప్రయత్నించాలని, వారికి తన సహకారం ఉంటుందన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రభాకర్ ఆధ్వర్యంలో అధ్యాపకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాధిక, చైతన్య, హరితకుమారి, రహీమున్నీసా, రవీందర్, శశిధర్, భవాని, ఉదయ్‌కుమార్, మహేష్, శ్రీనివాస్, ఆదర్శ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పట్టణంలోని అన్నివార్డుల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేయాలి

**-డీసీసీ అధ్యక్షులు**

**కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

*జనగామ టౌన్, జనవరి 23 ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలోని అన్నివార్డుల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేయాలని డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం జనగామ పట్టణ కాంగ్రెస్‌పార్టీ సమన్వయ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరిప్రతాప్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ అన్నివార్డుల్లో సామాజిక సమతుల్యత పాటించాలని, అన్నివర్గాలకు వార్డు కమిటీ ఎన్నికలలో ప్రాతినిథ్యం కల్పించాలన్నారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి అన్ని ఎన్నికలకు సిద్ధం చేయాలని సమన్వయ కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు. అలాగే పాఠశాల యాజమాన్య కమిటీలు కూడా ఏర్పాటుచేసి పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తద్వారా



ప్రభుత్వ పాఠశాలలో చదువుతన్న విద్యార్థిని విద్యార్థులకు కొత్తభవిష్యత్ లభిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి ఎంతో కృషిచేస్తుందని, దాన్ని యాజమాన్య కమిటీల ద్వారా విద్యార్థుల నూతన భవిష్యత్‌కు దారులు వేయాలని జనగామ జిల్లాలోని కాంగ్రెస్‌పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించిన పట్టణంలోని 30వార్డులకు గాను వార్డు పార్టీ కమిటీలతోపాటు అనుబంధ సంఘాలైన యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, బీసీసెల్, ఎస్సీసెల్, మైనార్టీ సెల్ అన్నిచోట్ల నిర్మాణం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. కమిటీల నిర్మాణం అయ్యేవరకు సమన్వయ కమిటీ సభ్యులు పార్టీ ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం సమయపాలన పాటిస్తూ ఆయా వార్డులలో ఉన్న సామాజిక వర్గాలను సమతుల్యతను పాటిస్తూ కాంగ్రెస్‌పార్టీ నియమ నిబంధనలకు లోబడి కమిటీలు పూరినతచేసి పార్టీ బలోపేతానికి కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర కృష్ణస్వామి, జిల్లా యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్‌యాదవ్, మేడశ్రీనివాస్, సిద్ధిరాములు, గంగరబోయిన మల్లేశ్, గాదెపాక రాంచందర్, జక్కుల అనిత వేణుమాధవ్, చెంచారపు కరుణాకర్‌రెడ్డి, బొట్లనర్సింగరావు, రంగురవి, అజారుద్దీన్, సతీష్, మల్లేశ్, ప్రభాకర్, సిద్దులు, సంజీవరెడినడ, ప్రవీణ్, సంజీవరెడ్డి నితిన్ పాల్గొన్నారు.

# పాఖాల పూర్తి స్థాయి ఆయకట్టుకు సాగునీరందిస్తాం

**-ఎమ్మెల్యే దొంతి ఆదేశాలతో**

**ఇరిగేషన్ సీఈ, ఎస్ఈల వెల్లడి**

**నర్సంపేట, జనవరి 23, ప్రభాతవార్త**

పాఖాల నీటిపారుదల ప్రాజెక్టు కింద గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా 18193 ఎకరాలకు నీటిని సరఫరా చేస్తామని సీఈ విజయభాస్కర్, ఎస్ఈ వెంకటేశ్వరరావు సమీక్షా సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచనల మేరకు ప్రతిపాధనలు జరిగాయని ఇట్టి ప్రతిపాదనల ప్రకారం ఈ యాసంగి కూడా పాఖాల ప్రాజెక్టు కింద ఉండబడే ఆయకట్టు మొత్తానికి నీటిని సరఫరా చేయడానికి నిర్ణయించడమైంది. ప్రస్తుతం పాఖాల ప్రాజెక్టు నందు 1.685 టీఎంసీ నీటి నిల్వ కలదు పూర్తి స్థాయి ఆయకట్టుకు నీటిని అందించడం కొరకై 1.65 టీఎంసీ నీరు అవసరం ఉందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌తో, రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్యదర్శితో దగ్గరుండి చర్చించి అవసరమైన 1.65 టీఎంసీ నీటిని అవసరమైతే నాలుగు మోటర్ల ద్వారా నిరాటంకంగా ఏప్రిల్ వరకు అందిస్తామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ప్రస్తుతం రామప్ప నుండి పాఖాల ప్రాజెక్టుకు గత మూడు రోజుల నుండి మూడు మోటర్ల ద్వారా నీటిని ఎత్తిపోయడం జరుగుతుంది పాఖాల ఆయకట్టు రైతాంగం ఎలాంటి ఆందోళనలకు అయోమయానికి గురికావద్దని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని ఎస్ఈ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో దేవాదుల డీఈలు రవీందర్‌రెడ్డి, యశ్వంత్, మాజీ ఎంపిపి తక్కలపల్లి రవీందర్‌రావు పాల్గొన్నారు.



# కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సిపిఎస్) రద్దుకు కట్టుబడి ఉన్నాం

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట, జనవరి 23, ప్రభాతవార్త**



నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు నందు మంగళవారం తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ టిఎస్‌సిపిఎస్ఈయు నర్సంపేట డివిజన్ పరిధిలోని ఉద్యోగ ఉపాధ్యాయులు గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగులు సిపిఎస్ రద్దు విషయమై వినతిపత్రం సమర్పించగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం సిపిఎస్ విధానం ఉద్యోగులకు చాలా నష్టదాయకమని ఉద్యోగుల సొమ్ము కార్పొరేట్ కంపెనీలకు ధారా దత్తం చేయడం అన్యాయమని ఆ సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు కూడా వినియోగించుకోవచ్చునని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ గతంలో రాజస్థాన్, ఛత్తీస్గఢ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసిందని ఇక్కడ కూడా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టామని అదేవిధంగా మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనూ ప్రస్తావించామని తెలియజేశారు. వ్యక్తిగతంగా నేను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల వెంట సదా ఉంటామని ప్రభుత్వం కూడా త్వరలోనే సిపిఎస్ రద్దు పట్ల సానుకూల నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌సిపిఎస్ఈయు ఆర్గనైజింగ్ సెక్రెటరీ సోనబోయిన రవిచంద్ర, నర్సంపేట మండల అధ్యక్షులు పాత శ్యాంప్రసాద్, కోశాధికారి గోపాలరావు, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బానోతు వెంకన్న, ఖానాపూర్ మండల అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి పూనేం సురేందర్, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి బానోతు నరసింహా, జిల్లా బాధ్యులు మనుకోండ రమేష్, బానోతు స్వామి, బానోతు రవి, నాంపల్లి రాజశేకర్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లకురుమలు అధైర్యపడవద్దు



**-పక్కా ప్రణాళికతో నగదు బదిలీ ద్వారా గొర్రెల పంపిణీ**

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట, జనవరి 23, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం(జిఎంపిఎస్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గొల్లకురుమలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ జిల్లాలో, నియోజకవర్గంలో రెండో విడత గొర్రెల పంపిణీ కోసం గొల్లకురుమల 720 మంది లబ్ధిదారులు డిడిలు కట్టి ఎదురుచూస్తున్నారని వారు వివరించారు. అదేవిధంగా జిల్లాలో 11వేల మందిపైగా లబ్దిదారులకు పంపిణీ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డిడిలు కట్టిన లబ్ధిదారులతో పాటు మిగతా రెండో విడతలో మిగిలిపోయిన లబ్ధిదారులందరికీ పక్కా ప్రణాళికతో నగదు బదిలీ ద్వారా గొర్రెల పంపిణీ చేసే విధంగా చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు. ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సమస్యలు ఏయన్నా ఉంటే తమదృష్టికి తీసుకురావాలని గొల్లకురుయమలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కుండే లింగస్వామి, జిల్లా కోశాధికారి బొడ్డు రవి, మండల అధ్యక్ష కార్యదర్శులు భషబోయిన శ్రీను, జక్కుల మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు జక్క రవి, నాంచారి కుమారస్వామి, జలిక లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాదులపై తగు జాగ్రత్తలు పాటించాలి

**దుగ్గొండి, జనవరి 23, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంత ప్రజలు సీజనల్ వ్యాదులపై తగు జాగ్రత్తలు పాటించాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలకు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సిబ్బంది గర్భవతుల నమోదు చేయాలన్నారు. ప్రతి సోమవారం ప్రభుత్వ దావఖానకు గర్భవతులను పరీక్షకు ఆశా కార్యకర్తలు తీసుకొని రావాలన్నారు. టీబీ వ్యాది గ్రస్తులను గుర్తించి పరీక్షకు ప్రభుత్వ దావఖానకు పంపాలన్నారు. చిన్నపిల్లలకు టీకాలు సరైన సమయంలో వేయించేవిధంగా ఆశాలు, అవగాహన పరచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, పారితోషికం, మందులు అందజేస్తామన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందించాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు భరత్‌కుమార్, పృద్వీరాజ్, వనమాల, దుర్గారాణి, సీహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, స్టాఫ్‌నర్సు సబిత, మంజుల, ఫార్మసిస్టు రమణ, ఏఎన్ఎంలు రోజ, ప్రేమలత, రజిత, సరిత, విజయలక్ష్మి, సరస్వతి, సునిత, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## నర్సంపేట వార్త

# మోకుదెబ్బ క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేసిన ఎక్సైజ్ సీఐ



**నర్సంపేట, జనవరి 23, ప్రభాతవార్త**

గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ నూతన సంవత్సర క్యాలెండర్‌ను నర్సంపేట అబ్కారీ శాఖ కార్యాలయంలో సీఐ నరేష్‌రెడ్డి బుదవారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీఐ నరేష్‌రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ పరిధిలోని ఆరు మండలాల పరిధిలోని గౌడ సంఘాల కమిటీ సభ్యులు నూతన కమిటీలు వేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం పాత కమిటీల స్థానంలో కొత్తగా ఓటర్ లీస్ట్ ప్రకటించిన అనంతరం అధ్యక్ష, ఉపాధ్యక్ష, ఇతర కమిటీని అబ్కారీ శాఖ నిబంధనల ప్రకారం కమిటీని ఎన్నుకోవాలని సూచించారు. నూతన కమిటీలను మాత్రమే ప్రభుత్వ పథకాలు కానీ, ఎక్స్‌గ్రేషియా వర్తిస్తుందని నరేష్‌రెడ్డి తెలిపారు. మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా తాటి చెట్లపై నుండి పడి గాయపడిన, చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా రావడం లేదని, డివిజన్‌లో పెండింగ్‌లో ఉనన గీత కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణి చేయాలన్నారు. ఈఎక్స్‌స్ ఎస్ఐ రాజేశ్వరి, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్‌గౌడ్, సలహాదారు రామగోని సుధాకర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సంతోష్‌గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్‌డే వేడుకలకు గురిజన విద్యార్థిని

**చెన్నారావుపేట, జనవరి 23, ప్రభాతవార్త**



భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు మండలంలోని జోజిపేట నారాయణతండా గ్రామానికి చెందిన బానోతు అఖిల ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థిని హన్మకొండలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతుందన్నారు. పాఠశాల, కళాశాల స్థాయి నుండే విద్యార్థికి ఎన్‌సిసి పట్ల ఎక్కువ ఆసక్తిని చూపించేదన్నారు. ఈ క్రమంలోనే గణతంత్ర దినోత్సవ వేడుకల ఎన్‌సిసి తరుపున విద్యార్థినికి అరుదైన అవకాశం లభించి ఒదన్నారు. కాగా మారుమూల గ్రామం నుండి గిరిజన విద్యార్థిని డిల్లీ స్థాయికి వెళ్లడం పట్ల కుటుంబ సభ్యులు, బందువులు స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఎంతో గర్వకారణమని వారు విద్యార్థినిని అభినందించారు.

# నేతాజి యువతకు ఆదర్శ ప్రాయుడు

**నర్సంపేట, జనవరి 23, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్‌చంద్రబోస్ యువతకు ఎంతో ఆదర్శ ప్రాయుడని నేతాజి సూచించిన సన్మార్గంలో యువత నడవాలని స్థానిక ఎస్ఐ శీలం రవి అన్నారు. సుభాష్‌చంద్రబోస్ 127వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని నేతాజి విగ్రహం వద్ద సుబాష్‌యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవికుమార్ మాట్లాడుతూ బ్రిటీష్‌సామ్రాజ్యవాదుల నిరంకుష పాలనను తుదముట్టించడానికి రాజీలేని పోరాటం చేసిన నేతాజీ స్పూర్తి ఎంతో ఎంతో గొప్పదన్నారు. నేటి యువతీ యువకులు సుభాష్‌చంద్రబోస్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్‌యూత్‌క్లబ్ అధ్యక్షుడు, స్థానిక సొసైటి మాజీ ఉపాధ్యక్షుడు పాలాయి రవి పలువురు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# గుడి నిర్మాణంపై రాజకీయం చేయడం సరికాదు

**- రూ. 7.80 కోట్లు ఖర్చు అయ్యాయి**

**- దాతలు 97 లక్షలు ఇచ్చారు.. డీఎంఎఫ్‌టీ రూ.1.50 కోట్లు వెచ్చించాం**

**- మునిసిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి**



*భూపాలపల్లి రూరల్, జనవరి 23 (ప్రభాతవార్త):*
వెంకటేశ్వర గుడి నిర్మాణంపై రాజకీయం చేయడం సరికాదని భూపాలపల్లి మునిసిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లోక కళ్యాణార్థం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దంపతులు ఆలయాన్ని నిర్మించారన్నారు. ఆలయానికి రూ. 14 కోట్లు అవుతాయనే అంచనాతో ప్రారంభించగా ఇప్పటి వరకు రూ. 7.90 కోట్లు ఖర్చు అయ్యాయని వివరించారు. అలాగే వివిధ వర్గాల వారంతా దాతల రూపేన రూ. 97 లక్షలు వచ్చాయని, డీఎంఎఫ్‌టీ రూ. 1.50 లక్షలు వెచ్చించామని తెలిపారు. ఆలయ రిజిస్ట్రేషన్ కూడా వెంకటేశ్వరస్వామి పేరునే రిజిస్ట్రేషన్ అయిందన్నారు. ప్రభుత్వ అండదండలతో ఓ వ్యక్తి ప్రభుత్వ భూమిని యథేచ్ఛగా కబ్జా చేశాడని, అతనిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఆ వ్యక్తికి ఎమ్మెల్యే సహకారం ఉందని విమర్శించారు. ఈ సమావేశంలో ఎంపీపీ లావణ్య, కౌన్సిలర్లు మమత, మౌనిక, బద్ది సమ్మయ్య, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ హరిబాబు, నాయకులు సెగ్గం సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయితో పట్టుబడ్డ వ్యక్తిని రిమాండ్ చేసిన పోలీసులు

*భూపాలపల్లి రూరల్, జనవరి 23 (ప్రభాతవార్త):*
భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని కృష్ణకాలనీలో గంజాయితో పట్టుబడ్డ వ్యక్తిని రిమాండ్ చేసినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. పక్కా సమాచారం మేరకు కృష్ణకాలనీకి చెందిన యువకుడిని తనిఖీ చేయగా అతని వద్ద 155 గ్రాముల గంజాయి పట్టుబడిందన్నారు. దీంతో మంగళవారం అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

## కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా పండుగ కనకయ్య

*తరిగొప్పుల, జనవరి 23 (ప్రభాతవార్త) :*



జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశానుసారం మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో గ్రామశాఖ కమిటీని మంగళవారం ఏర్పాటు చేశారు. తరిగొప్పుల గ్రామ అధ్యక్షుడుగా పండుగ కనకయ్య, ఉపాధ్యక్షులుగా చెన్నూరి మహేందర్, బత్తుల మహేష్, ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ రాజు, కోశాధికారిగా ఏదునూరి భూమయ్య, కార్యదర్శిగా కల్వరాజులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా కనకయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా నాయకత్వానికి మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్, కోఆర్డినేటర్ వగలబోగిన యాదగిరి, నాయకులు శ్రీనివాస్, చంద్రయ్య, శివకుమార్, వీరన్న, ఇంద్రారెడ్డి, లూకా, యాకూబ్, ఎడ్లనవీన్, గాదెపాక శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.

## నూతన భూగర్భగనుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలి

**- సీఎండీని కలిసిన ఎమ్మెల్యే, ఏఐటీయూసీ బృందం**

*కొత్తగూడెం, జనవరి 23 - (ప్రభాతవార్త):*
కోల్‌బెల్టు ప్రాంతాల్లో ప్రతిపాదనలో ఉన్న నూతన ప్రాజెక్టులతో పాటు కొత్త భూగర్భ గనుల ఏర్పాటుపై యాజమాన్యం దృష్టి సారించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, సాబీర్‌పాషాతో కలిసి సంస్థ సీఎండీ బలరాంను కలిసి చర్చించారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ... గడిచిన దశాబ్ద కాలంగా ఒక్క నూతన భూగర్భ గనిని ప్రారంభించలేదని, గత ప్రభుత్వం నూతన గనులు ఏర్పాటు చేస్తామన్న హామీ వలన బాట పట్టించని అన్నారు. బొగ్గు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలని కోరారు.

## అశ్వాపురంలో జిపిడిపి గ్రామసభ

*అశ్వాపురం,జనవరి23,(ప్రభాతవార్త).*
అశ్వాపురం మేజర్ గ్రామపంచాయతీ (జిపిడిపి)గ్రామ పంచాయతీ డవలప్‌మెంట్ ప్లాన్ తుది గ్రామసభ మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ బానోత్ శారద అధ్యక్షతన జరిగింది. ఈ గ్రామసభకు ముఖ్య అతిధిగా ఎంపీపీ ముత్తినేని సుజాత హాజరై మాట్లాడుతూ ప్రజలు ప్రతి గ్రామసభకు హాజరై సమస్యలను తెలియజేసినపుడే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. 2024.2025జిపిడిపి ని గ్రామసభ ఆమోదించింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్యా చందులాల్ మండలపరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కే ఖదీర్ ఎంపీటీసీ తుక్కారి గంగాభవాని వార్డుసభ్యులు గాదె కేశవరెడ్డి చంద్రకళ చిక్కా పద్మ కొమరం కౌసల్య నూకల శ్రావణి సంధ్య జిపి కో ఆప్షన్‌సభ్యులు గంజి షాహిద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యోగితావేణి ఏఎన్ఎంలు అంగన్‌వాడీ టీచర్లు ఆశావర్కర్లు ఐకేపీ వివోఏలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులకు ఇచ్చిన హామీ నెరవేర్చి

**- నా మిత్రుడు మిత్రసేన పేరును నిలబెడతా : ఎమ్మెల్యే జారె**



*చంద్రుగొండ, జనవరి 23 - (ప్రభాతవార్త):*
చంద్రుగొండ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యార్థుల నైపుణ్యత పెంపొందించే క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే 2000 నుంచి 2006 వరకు అదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు చంద్రుగొండ, జూలూరుపాడు, అన్నపురెడ్డిపల్లి, వియ్యంబంజర ఈ నాలుగు మండలాల్లో సుమారు లక్ష మందికి పైగా జనాభా ఉన్నారు. ఆ నాలుగు మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో డిగ్రీ కాలేజీ మినీ క్రీడా మైదానాలు, గ్రంథాలయాలు లేవు. విద్యార్థుల తమ భవిష్యత్తు కోసం ఉన్నత విద్య కోసం చంద్రుగొండ నుంచి కొత్తగూడెం వరకు 23 కిలో మీటర్ల జూలూరుపాడు నుంచి కొత్తగూడెం 23 కిలోమీటర్లు వియ్యం బంజరం నుంచి సత్తుపల్లి 18 కిలోమీటర్లు, అన్నపురెడ్డిపల్లి నుంచి సత్తుపల్లికి 33 కిలో మీటర్ల వరకు పైగా సమయాన్ని వెచ్చించి ప్రయాణం చేయాల్సి వస్తుందని, గతంలో ప్రజాప్రతినిధులు వాటిని నెరవేరుస్తామని హామీ ఇచ్చారు కానీ ఒకటి అభివృద్ధి జరగలేదని, జనాభా పెరుగుదల దానికి తగ్గ అభివృద్ధికి సమాలోచన చేస్తూ చదివిన పూర్వ విద్యార్థులు ఈ నాలుగు మండలాల ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ మినీ క్రీడా ప్రాంగణం, గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని 2009 నాటి కాంగ్రెస్ ఎమ్మెల్యే కీర్తిశేషులు వగ్గెల మిత్రసేన చంద్రుగొండ మండలంలో అన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అప్పటి నుంచి నేటి వరకు ప్రభుత్వాలు ఎమ్మెల్యేలు మారినా హామీలు మాత్రం నెరవేరలేదంటూ జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ప్రస్తుత ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు ఫోన్ చేసి మిత్రసేన ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఆనాటి కాంగ్రెస్ ఎమ్మెల్యే తన మిత్రుడు మిత్రసేన ఇచ్చిన హామీలను నెరవేర్చి తన మిత్రుడి పేరు నిలబెడతానంటూ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నందమోహన్, రాజేష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికులకు సేఫ్టీ మోకులు అందించాలి

**- బెల్టుషాపులను తక్షణమే తొలగించాలి**

**-ఎమ్మెల్యేకు గీతకార్మికుల వినతి**

*పాలకుర్తి, జనవరి 23 (ప్రభాతవార్త) :*
విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్టుషాపులను తక్షణమే తొలగించాలని, అదేవిధంగా గీతకార్మికులకు సేఫ్టీ మోకులు అందించాలని తదితర డిమాండ్లతో కూడిన 16 అంశాలుగల మెమోరాండంను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి కల్లుగీత కార్మికసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుర్ర ఉప్పలయ్య, బాల్నె వెంకటమల్లయ్య అందచేశారు. తరతరాల నుంచి ఏజెన్సీ ఏరియాలోని గ్రామాలలో గీతవృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్న కల్లుగీత కార్మికులు తమ సొసైటీలను రద్దుచేయడంతో ఉపాధి కోల్పోయారని, ప్రభుత్వం వృత్తిదారులకు ఇచ్చే సంక్షేమ పథకాలు వీరికి వర్తించడం లేదని, ప్రభుత్వం వెంటనే స్పందించి రద్దుచేసిన సొసైటీలను పునరుద్ధరించాలన్నారు. సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, బెల్టుషాపులతో కల్లు అమ్మకాలు పడిపోతున్నాయని, కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా బెల్టుషాపులను పూర్తిగా తొలించి ప్రకృతి పానియం కల్లును ప్రోత్సహించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం కార్మికుల అంశాలను ఖచ్చితంగా అమలు చేస్తా మని, చెట్లపెంపకానికి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలన్న ఉన్న 560జీవో అమలు ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారని, త్వరలో సంఘం రాష్ట్ర నాయకత్వంతో భేటీ అయ్యి సమస్యల పరిష్కారంకోసం కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మగాని రమేష్, కమ్మగాని నాగన్న, జిల్లా కమిటీ సభ్యులు బస్వగాని మహేందర్, వడ్లకొండ వెంకటేశ్, పరిదుల భాస్కర్, బండి కొండయ్య, మూల మహేష్, గూడ రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.



# సర్పంచ్‌ల ఆత్మీయ సమావేశంలో రసాభాస

**-జెడ్పికోఆప్షన్ సభ్యుని ప్రసంగాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ సభ్యులు**

**-పదవులు ఉన్నా లేకున్నా ప్రజలకు సేవకులమే**





మహబూబాబాద్‌రూరల్, ,ప్రభాతవార్త

గ్రామాలలో పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేవిధంగా సేవకులుగా పనిచేద్దామని మహబూబాబాద్ మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు భూక్య మౌనిక అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని మండలపరిషత్‌లో ఎంపిపి మౌనిక అధ్యక్షతన సర్పంచ్‌ల పదవికాలం ఈ నెలతో పూర్తి అవుతున్న నేపథ్యంలో ఆత్మీయ వీడుకోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సభకు జిల్లాపరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ పాషా, జెడ్పిటిసి ప్రియాంకలు హాజరై ప్రసంగిస్తుండగా కాంగ్రెస్ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఒక్కసారిగా పోడియం వద్దకు వచ్చి వారి ప్రసంగాన్ని అడ్డుకున్నారు. గత ప్రభుత్వం ఏమి చేయలేదని ఇప్పుడు వాటి గురించి సభలో చర్చించకూడదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి చర్చ జరుగాలని డిమాండ్ చేశారు. తదనంతరం రోడ్లుభవనాల శాఖ, నీటిపారుదలశాఖ, మహిళా శిశుసంక్షేమ శాఖ, పంచాయతీరాజ్‌శాఖలపై చర్చించారు. సర్పంచ్‌లు చేసిన పనులకు పెండింగ్ బిల్లులను త్వరితగతిన మంజూరు చేయాలని సర్పంచ్‌లు కోరారు. అనంతరం సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో తహాశీల్దారు భగవాన్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఎల్ది మల్లయ్య, మండల పంచాయతీ అధికారి హరిప్రసాద్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడిమెటీరియల్ పంపిణీ



సీరోలు,జనవరి23,ప్రభాతవార్త

మండలంలోని కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గిరిజన సామాజిక చైతన్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ తన కూతురు జ్ఞాపకార్థం అందించిన స్టడిమెటీరియల్‌ను ప్రభుత్వ విప్ రామచందర్‌నాయక్, తీన్మార్ మల్లన్నలు మంగళవారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. వాటితో పాటు మహనీయుల జీవిత చరిత్రల పుస్తకాలను కూడా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుగులోతు కిషన్‌నాయక్ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉంటూ సామాజిక సేవలు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. అదేవిధంగా మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలను కూడా అందజేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. అంబేద్కర్, పూలే స్ఫూర్తితో విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం ఇస్లావత్ లచ్చిరాం, గ్రామ సర్పంచ్ యానాల గంగాధర్‌రెడ్డి, ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకులు గుగ్గీళ్ల పీరయ్య, కొప్పుల రమేష్, గ్రామస్థులు వెంకన్న, కృష్ణారెడ్డి, వేణు, మల్సూర్, మంగిలాల్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేతాజి ఆశయాలను కొనసాగించాలి



మహబూబాబాద్‌రూరల్,జనవరి23,ప్రభాతవార్త

మహబూబాబాదలో నేతాజి సుభాష్‌చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా జాతీయ పరామక్రమ దివాస్‌ను భగత్‌సింగ్ స్టడి సర్కిల్ ఘనంగా నిర్వహించింది. మంగళవారం నేతాజి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కళ్లెం వీరారెడ్డి మాట్లాడుతూ నేతాజి సుభాష్ చంద్రబోస్ తెలివైన, చురుకైన విద్యార్థి అని, సివిల్ సర్వీసెస్‌లో అత్యుత్తమ ర్యాంక్ సాదించిన అపర మేధావి నేతాజి సుభాష్‌చంద్రభోస్ అని కొనియాడారు. నేటి యువత నేతాజి సుభాష్‌చంద్రబోస్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, ఉప్పలయ్య, తండ సదానందం, సైదులురెడ్డి, అశోక్, బావ్‌సింగ్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో చందన్ కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:

అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా 35 రోజుల నుండి రాజాపేటలో కొనసాగిన ఆధ్యాత్మిక భక్తి కార్యక్రమాలపై మంగళవారం చందన్ కార్యక్రమం నిర్వహించారు. రామకృష్ణ సాయి మందిరంలో 35 రోజులుగా ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్న భక్తులు, ప్రజలు, దాతలు, సేవకులు పాల్గొని విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు చెప్పారు. శ్రీరాముని, హనుమంతుని ఆలయంలోని ఇతర దేవత మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు మఠంల రామేశ్వర్ దాసన ఆశీర్వచనం చేశారు.

## దోపిడి రహిత సమాజం కోసం కృషిచేసిన మహనీయుడు




గార్ల, జనవరి23 ప్రభాతవార్త:

దోపిడి, పీడన అణిచివేత లేని సమాజ స్థాపన కోసం కృషిచేసిన మహనీయుడు కారల్‌మార్క్స్, లెనిన్ అని పిడిఎస్‌యు మండల ప్రధాన కార్యదర్శి మునగాల మహేష్ కొనియాడారు. గుంటూరు కారం సినిమాలో విలన్ పేర్లకు కారల్‌మార్క్స్, లెనిన్ మహనీయుల పేర్లు వాడటాన్ని నిరసిస్తూ మండల పరిధి మద్దివంచ గ్రామంలో దిష్టిబొమ్మను దగ్గం చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రపంచానికి కమ్యూనిజంను పరిచయం చేసిన వ్యక్తిని శ్రామికవర్గ సిద్ధాంతందాస్ క్యాపిటల్ రచించిడమే కాక రష్యాదేశంలో విప్లవం విజయవంతం చేసినది లెనిన్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో పేదప్రజల విముక్తి కోసం అనేక పోరాటాలు జరుగుతున్నాయని, ప్రజల సమస్యల కోసం పోరాటాలు చేసి జీవితాలు త్యాగం చేసిన మహనీయుల పేర్లను విలన్ పేర్లకు వాడటం డైరక్టర్ చేసిన తప్పిదమని, వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని పేర్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులుకె.పవన్, డి.సతీష్, రామకృష్ణ, పృథ్వీరాజ్, వినయ్, గుంశ, బోలేశ, తదితరులున్నారు.

## సంస్కృతి సంప్రదాయాలను గౌరవించాలి



గార్ల, జనవరి23 ప్రభాతవార్త:

విద్యతో పాటు మన సంస్కృతి సంప్రదాయాలను అలవరుచుకొని వాటి గౌరవించడం నేర్చుకోవాలని విశ్వశాంతి విద్యాలయ కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి, ప్రిన్సిపాల్ పసుపులేటి రమేష్, సూచించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకొని విద్యాలయంలో సాంస్కృతిక నృత్యపోటీలు, ఆటల పోటీలను నిర్వహించారు. ఈసందర్బంగా పాఠశాలలో నిర్వహించిన సంప్రదాయ నృత్యాలు, సంస్కృతి సంప్రదాయలను గౌరవించేటట్లు, వాటిని తెలియచెప్పే పాటలు డాన్స్‌లు, స్కిట్లు ఆకర్షణీయంగా, అందరని అలరించాయి. విద్యతో పాటు ఆటాపాటలు, శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగించి మెదడు మేదస్సును పెంపొందిస్తాయని, మంచినైపుణ్యాలను అలవరుచుకొని భవిష్యత్ సమాజంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరిచుకుంటు మనోధైర్యంగా ఎదగాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఘనంగా జాతీయ పరాక్రమ్ దివాస్



కురవి,జనవరి23,ప్రభాతవార్త

మండలంలోని సుదనపల్లి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం నేతాజి సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా జాతీయ పరామక్రమ్ దివాస్‌ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం సుభాష్ చంద్రబోస్ జన్మించిన జనవరి 23న ప్రతి సంవత్సరం పరాక్రమ్ దివాస్ జరుపాలని చెప్పినట్లు తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నం ప్రదీప్‌కుమార్, తాతారావు, ఎండి అంజద్‌పాషా, ఎస్.కె అస్మత్‌పాషా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాంస విక్రయాలు నిలిపివేత

మరిపెడ,జనవరి23,ప్రభాతవార్త



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జనవరి 26న మున్సిపల్ కేంద్రంలో మాంస విక్రయాలు నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశానుసారం గణతంత్ర దినోత్సవం రోజున మాంసము, చికెన్, చేపల విక్రయాలు నిలపుదల చేస్తున్నామన్నారు. ఈ నిబంధనలను వ్యాపారస్థులు కచ్చితంగా పాటించాలని నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ మురళి, హన్సర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట పార్లమెంట్ టికెట్ ఆదివాసిలకే కేటాయించాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జనవరి23,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా పార్లమెంట్ స్థానం ఆదివాసిలకే కేటాయించాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పెరుమాళ్ల జగన్నాథం భవన్‌లో జెఎసి జాతీయ చైర్మన్ చందా లింగయ్యదోర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్‌లో గత మూడు పర్యాయాలుగా లంబాడ సామాజిక వర్గానికే కేటాయించారని ఈ దఫా అన్ని రాజకీయ పార్టీలు ఆదివాసిలకు రాజకీయంగా అవకాశం కల్పించాలన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో అధివాసిలు అధికంగా ఉన్నందున 2024లో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఆదివాసి అభ్యర్థులకే అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జెఎసి రాష్ట్ర ఇంచార్జ్ శ్రీనాథ్, లక్ష్మయ్య, రత్నం, శరత్, సత్యనారాయణ, నారాయణ, వాసం రామకృష్ణ, పులి శ్రీను, కృష్ణప్రసాద్, పాపారావు, నర్సింగరావు, దుర్గ, బాలరాజు, రాజు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాలను ఆధారంగా కోర్సులను ఎంపిక చేసుకోవాలి : ప్రిన్సిపాల్

నెల్లికుదురు, జనవరి 23, ప్రభాతవార్త

ప్రతి విద్యార్థిలో తనకు నచ్చిన ఏదో ఒక్క నైపుణ్య దాగి ఉంటుందని,అందుకుని ప్రతి విద్యార్థి తనకు నచ్చిన నైపుణ్యాలను ఆదారంగా కోర్సులను ఎంపిక చేసుకున్నట్లైయితే అలాంటి విద్యార్థులు జీవితంలో ఓలక్ష్యంతో ముందుకుపోయి, ఉజ్వల భవిష్యత్‌వైను పయణిస్తారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి,మహబాద్ డిగ్రీ కళాశాల అద్యానకులు విజేందర్,మల్లేశంలు విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి మర్సకట్ల అనీల్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడ్‌లైన్సుపై ప్రత్యేక అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వ్యక్తికి నిజమైన అభిరుచి ఎక్కడో ఉందో గ్రహించి,అదే దిశగా పనిచేసే అవకాశంను ఎంచుకోవడంతో మొదటినుండి మార్గదర్శకత్వం



తీసుకోవడం ఎల్లప్పుడు మంచిదన్నారు.మంచి గైడ్‌లైన్సు( మంచి సలహాలు)తో వ్యక్తికి మంచి కెరీర్ ( మంచి భవిష్యత్) చేకూరుతుందని,ఉత్తమ కెరీర్‌కు సంబందించిన పలు అంశాలను వివరించారు.డిగ్రి కెర్సులను తీసుకునే ముందు విద్యార్థులు ఏ కోర్సు చేస్తె జీవితంలో స్థిరపడుతామో అలోచించి తనకు నచ్చిన కోర్సును తీసుకోవడం మంచిదన్నారు.విద్యార్థులు మంచి ప్రణాళియుతంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావడానికి కృషి చేయాలన్నారు. కళాశాల అద్యాపకులు ప్రకాష్ బాబు, కవిరాజ్, రఘురాం, శ్రీనివాస్, రామ్మూర్తి, నాగేశ్వర్‌రావు, సుధాకర్, మహేందర్, యాకన్న, సుభాష్, స్పందన తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

# బిల్లులు లేకుండా విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు

నర్సింహులపేట, జనవరి 23, ప్రభాతవార్త

విత్తనషాపు డీలర్లు రైతులకు ఎరువులు విత్తనాలు విక్రయించేటప్పుడు తప్పనిసరిగ్గా సంబంధిత బిల్లులను ఇవ్వాలని స్థానిక ఎంఏఓ రామకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేధిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ప్రభుత్వ నిబంధనల మేరకు నఖిలి విత్తనాలు,పురుగు మందులు,విత్తనాలు బిల్లులు లేకుండా విక్రయిస్తే షాపుల నిర్వాకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు : ఎస్సై

నర్సింహులపేట,జనవరి 23, ప్రభాతవార్త

ఆకేరువాగు నుండి ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై గుండ్రాతి సతీష్ తెలిపారు. మంగళవారం స్దానిక పోలీస్‌స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ....ప్రభుత్వ ఉత్తర్వూల మేరకు అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ఆదర్శ పాఠశాలలో ధరఖాస్తుల స్వీకరణ

నర్సింహులపేట,జనవరి 23, ప్రభాతవార్త

ఆదర్శ పాఠశాలలో 2024..25 విద్యా సంవత్సరానికిగాను 6 నుండి 10వ తరగతి వరకు ఖాలీగా ఉన్న సీట్లకోసం ధరఖాస్తుల స్వీకరించనున్నట్లు స్థానిక ప్రిన్సిపాల్ ఆనంద్‌బాబు తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.....మోడల్‌స్కూల్‌లో 2024..25 విద్యా సంవత్సరానికిగాను 6 నుండి 10వ తరగతి వరకు 100సీట్లు ఖాలీగా ఉన్నట్లు తెలిపారు.ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

తొర్రూరు,జనవరి 23,ప్రభాతవార్త

తపస్ ఆధ్వర్యంలో నేత్రాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళాలు అర్పించారు.కర్తవ్యబోద్ దివస్ సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ అతి చిన్న వయసులోనే ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి స్వాతంత్రం కోసం మీరు రక్తాన్ని దానం చేయండి నేను స్వాతంత్రం తీసుకు వస్తానని సైనికులలో ఉత్తేజం నింపినటువంటి మహావ్యక్తి అని అన్నారు.ఆయన భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షుడిగా పని చేశాడని,ఇండియన్ సివిల్ సర్వీస్ ఉద్యోగానికి రాజీనామా చేసి జపాన్ జర్మనీ దేశాలలో బందీగా ఉన్న భారత సైనికులతో భారత జాతీయ సౌన్యం ఏర్పాటు చేసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి అని,నేటి యువతకు ఆదర్శప్రాయడని అన్నారు.ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల అధ్యక్షులు తెమడ హరిబాబు,తొర్రూర్ మండల ప్రధాన కార్యదర్శి ఆకోజు అరుణ్ కుమార్,నర్సింహులపేట మండల అధ్యక్షులు అమరగొండ మహేందర్,మేరుగు రమేష్ తాళపల్లి రాజు జిల్లా టెక్నికల్ లింక్ కన్వీనర్ చెన్నోజు కళ్యాణ్,మహాదేవుని వీరేశం,సందీప్ తదితరులు పాల్గొన్నారు.




# కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

తొర్రూరు,జనవరి 23,ప్రభాతవార్త



మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్ ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసి ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 నుండి 25 సంవత్సరాలుగా మున్సిపాలిటీ కార్యాయాల్లో విధులు నిర్వహిస్తున్నారని వారికి చాలీచాలని వేతనాలతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని,గత ప్రభుత్వం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని మాట ఇచ్చి తప్పుకున్నారని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో మున్సిపాలిటీలో వివిధ కేటగిరిల్లో పనిచేసే కార్మికులకు న్యాయం చేయాలని వారు కోరగా ఎమ్మెల్యే కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా కార్మికులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకట్రాం నరసయ్య, శంకర్, వెంకన్న, యాకయ్య, శ్యామ, రామస్వామి ,వెంకన్న, ఎల్లయ్య, నరేష్, యాకయ్య,మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 20 కింటాల్ల నల్లబెల్లం స్వాధీనం,ఇద్దరు అరెస్టు : ఎస్సై సతీష్

నర్సింహులపేట,జనవరి 23, ప్రభాతవార్త



మండలంలోని వంతడుపల స్టేజి వద్ద నిర్వహించిన పోలీసులు జరిపిన వాహానాల తనిఖీలో మంగళవారం 20 కింటాల్ల నల్లబెల్లం స్వాధీ నం చేసుకోవడంతో పాటు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై గుండ్రాతి సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....వాహాన తనిఖీ నిర్వహిస్తుండగా రోడ్డుపక్కన దూరంగ అనుమానస్పదంగా ఆపిఉన్న అశోకలేలాండ్ వాహానాన్ని వెంబడించి తనిఖీ చేయడంతో 40భస్తాల నల్లబెల్లం (20 కింటాలు),50కేజీల పటికను పట్టుకున్నామన్నారు.ఈ క్రమంలో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా వారు మరిపెడ నేతావత్ తండాకు చెందిన నేతావత్ వెంకటేష్,సన్నూరుకు చెందిన చినపాక వెంకన్నలు చిత్తూరు నుండి బెల్లం తీసుకొచ్చి తండాల్లో అమ్ముతున్నట్లు తెలిపారన్నారు. అశోక్‌లేలాండ్ వాహానంతోపాటు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడంతోపాటు సుమారు రూ.2లక్షల విలువైన నల్లబెల్లం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా యువజన క్రీడోత్సవాలు

జనగామ టౌన్, జనవరి 23 ప్రభాతవార్త :



ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్టన్ గ్రౌండ్‌లో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని మంగళవారం సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కళాశాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా జనగామ సీఐ ఎలబోయిన మల్లేశ్‌యాదవ్ హాజర సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి క్రికెట్ టోర్నమెంట్స్‌ను ప్రారంభించారు. అనంతరం సీఐ శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. యువత క్రీడల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, శారీరక దృఢత్వం కోసం ఆటలు తోడ్పడుతాయని, జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేధించుకోవడానికి ఆత్మస్థైర్యం ఆటలు ఆడేవారికి ఎక్కువ ఉంటుందన్నారు. ముఖ్యంగా సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా యువత అందరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని, స్వాతంత్ర పోరాటంలో సుభాష్‌చంద్రబోస్ తీరు మరువలేనిదన్నారు. ఇలాంటి మహనీయుల జయంతిని పురస్కరించుకని మరెన్నో సేవా కార్యక్రమాలు చేసేవిధంగా యువత ముందుండాలని అన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి, ఎస్‌ఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజు మాట్లాడుతూ ఏబీవీపీ అంటే క్రమశిక్షణ కలిగిన విద్యార్థి సంఘం అన్నారు. అలాంటివిద్యార్థి సంఘం ఎప్పుడు కూడా యువతకు ఆదర్శంగా ఉంటుందన్నారు. క్రీడా యువజన ఉత్సవాలు నిర్వహించిన ఏబీవీపీ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి కార్తిక్, దొంగోని వంశీ, దేవులపల్లి నితీష్, నగర ఉపాధ్యక్షులు అరవింద్, నవీన్, ఉదయ్, నరేష్, హర్షవర్ధన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ మల్లం లక్ష్మీనారాయణ సేవలు మారువలేనివి

బచ్చన్నపేట, జనవరి 23 ప్రభాతవార్త :

సీపీఐ సీనియర్ నాయకులు గీత పనివారల సంఘం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మల్లం లక్ష్మీనారాయణ సేవలు మరువలేనివన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంగళపల్లి జనార్ధన్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో 4వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతు తన తుదిశ్వాస విడిచే వరకు తాను నమ్మిన సిద్దాంతానికి కట్టుబడి కొనసాగాడని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బంటుపాండు, ఉమ్మెంతల వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, తమ్మడి రమేష్, దండుగల ఐలయ్య, రాపెల్లి శాంతయ్య బీమిరెడ్డి జనార్దన్‌రెడ్డి, ఎలికట్టె అంజనేయులు పాల్గొన్నారు.

# బుర్రకథ రూపంలో బ్రహ్మంగారి చరిత్ర

**గూడూరు, జనవరి 23, ప్రభాతవార్త**

శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్రను బుర్రకథ రూపంలో వివరిస్తున్న కళాకారులు స్థానికులను ఆకట్టుకుంటున్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి జననం నుండి ఆయన సమాధి అయ్యే వరకు అన్ని ఘట్టాలను బుర్రకథ కళాకారులు వీనుల విందుగా తమ గానంతో వివరిస్తున్నారు. తొర్రూరు మండలం కంఠాయ పాలెం గ్రామానికి చెందిన బూర రాము బుర్రకథ కళాబృందం వారు మూడు రోజులుగా పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో వీరబ్రహేంద్రస్వామి కథా గానం చేస్తున్నారు. బ్రహ్మంగారి కాలజ్ఞానాన్ని వినిపిస్తున్నారు. స్థానిక విశ్వబ్రాహ్మణ కుటుంబాల వారి సహకారంతో ఈ బుర్రకథ కళారూపాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాన కథకుడు బూర రాము మాట్లాడుతూ 42 సంవత్సరాలుగా తమ బృందం వీరబ్రహ్మేంద్రస్వామి జీవితచరిత్రపై పలు ప్రాంతాల్లో బుర్రకథ కళా ప్రదర్శనలు ఇవ్వడం జరిగిందని, ఇప్పటి వరకు మూడు రాష్ట్రాలు, ఏడు జిల్లాల్లో 1298 ప్రదర్శనలు ఇచ్చినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక, ధార్మిక ప్రచార కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పరంగా సమాజంలో సాంఘీక దురాచారాల పట్ల ప్రజలకు అవగాహన కలిగించేందుకు కూడా బుర్రకథ కళా ప్రదర్శనలు ఇస్తున్నట్లు తెలిపారు. టిటిడి వారి ధార్మిక ప్రచార కార్యక్రమాల్లో తమ బృందం పాల్గొంటుందని తెలిపారు. బ్రహ్మంగారి జీవిత చరిత్ర ఆసాంతం ఐదు రోజుల పాటు బుర్రకథ రూపంలో వివరించడంతో పాటు చివరి రోజున ప్రత్యేక పూజలు నిర్వహించి విశ్వశాంతి కొరకు 101 జ్యోతులను వెలిగిస్తామని తెలిపారు.



తమ బుర్రకథ ప్రదర్శనకు మంచి ప్రజాదరణ లభిస్తుందని, తనకు సహాయకులుగా (వంతలు) తమ గ్రామానికే చెందిన జలగం యాకన్న, కుమ్మరికుంట సోమన్నలు కొనసాగుతున్నారని రాము తెలిపారు. బుర్రకథ గానంలో భాగంగా మంగళవారం వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణవేడుక గురించి వివరించిన సందర్భంగా స్థానిక విశ్వబ్రాహ్మణ కుటుంబాల వారితో ప్రత్యేక పూజలు చేయించారు.

# పొద్దాడి కల్లులో ఉండే ఎన్నో ఆరోగ్య గుణాలు

-కిడ్నీ మూత్ర పిండల నుండి రక్షించుకోవచ్చు

**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:**

పొద్దాడి కల్లులో ఉండే ఆరోగ్య గుణాలు గౌడ కులస్తులు తెలిపినప్పటికీ, నిజమే అంటున్న కల్లు ప్రియులు. వివరాలకు వెళితే గౌడ కులస్తులకు ప్రత్యేకమైన వృత్తి తాటికల్లు గీయడంలో ప్రధాన వృత్తిని ఎన్నుకోగా రాను రాను కల్లును గీయడంలో తగ్గుముఖం పడుతుంది. కల్లులో ఉండే పొద్దాటికల్లు, న్యాపతాడు, పరుపుతాడు, పందుతాడు అనే చెట్లలో ఉండే విధంగా ఉంటుంది. డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి సీజన్లో తాటికల్లు పారుతున్న క్రమంలో పొద్దాటికల్లు నుండి అదాయం పుష్కలంగా ఉంటుందని, పొద్దటి కల్లు చలికాలంలో జోరుగా పారుతున్న క్రమంలో కల్లులో ఎలాంటి కల్తీ లేకపోవడం గమనార్హం. గౌడ కులస్తులు ఈ సీజన్లో ఎక్కువ ఆదాయాన్ని పొందుతారు. పొద్దాటి కల్లు తాగడం వల్ల చిన్న పిల్లలకు తాగించడములో మంచి శ్రేయస్కరం అని గౌడ కులస్తులు తెలిపారు. పెద్దలకు మూత్రపిండంలో ఉండే రాళ్ల రక్తప్రసరణ కిడ్నీ ఫాస్ట్గా జనరేట్ అవ్వడంతో పాటు చురుకుతనం కనిపిస్తుందని, ఉదయం పూట పిల్లలకు గ్లాస్ తాగడం వల్ల శ్రేయస్కరమని ఆయుర్వేద నిపుణులు తెలుపుతున్నారు. పొద్దాడి కల్లు తాగడం వల్ల మనిషి అలసట ఉండదని, శరీర అవయవాళ్ళతో పాటు శర్మవాదుల నుండి రక్షిస్తుందని ఈ సందర్భంగా ఆయుర్వేదిక నిపుణులు, గౌడ కులస్తులు, సీనియర్ సిటిజనన్స తెలిపినప్పటికీ కల్లు ప్రియులు ఉదయం పూట 7 గంటల నుండి 9 గంటల వరకు పొద్దాటికల్లును సేవించడంలో ఆనందంగా ఉంటుందని తెలియజేస్తున్నారు. పొద్దడి కల్లు తాగడం వల్లా మగర్, బీపీ ఇతర వ్యాధుల నుండి రక్షించుకోవచ్చని అన్నారు. పొద్దాటి కల్లును సేవించడంలో మధుమేహం వ్యాధి నుండి దూరంగా ఉంచవచ్చని ఆయుర్వేదిక నిపుణులు, వృద్దులు తెలియజేస్తున్నప్పటికి నిజమే అని వృద్దులు తెలియజేస్తూ, పొద్దాడు సీజన్



దాటగానే పరవుదాడు మార్చి, ఏప్రిల్ సీజన్లో రావడం వల్ల ప్రజలు ఎక్కువ మొగ్గు సూపర్ అని, అలాగే ఈ సీజన్లో తాటి ముంజలు కూడా తాజాగా ఉండడం వల్ల పిల్లలు, పెద్దలు ఇష్టంగా తింటారని, ముంజాలు తినడం వలన పిల్లలకు, వృద్దులకు ఆరోగ్యంగా ఉంటారని, అలాగే జూన్, జూలై, ఆగస్టులో పందు తాళ్ల చిక్కగా గట్టిగా ఉండడం వల్ల ఈ కల్లులో ఎక్కువగా ఇష్టపడరు అని తెలియజేస్తున్నప్పటికీ మద్యం దుకాణాల్లో మద్యం తాగడం వల్ల ఆరోగ్య క్షీణించడమే కాకుండా ముసలి తనం ఏర్పడుతుందని, కానీ ప్రకృతి నుండి వచ్చే కల్లు తాగడం మనిషికి శ్రేయస్కారము అని గౌడ కులస్థులు తెలియజేస్తున్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కాళేశ్వరం(మహదేవపూర్), జనవరి 23, ప్రభాతవార్త**

మహదేవపూర్, కాళేశ్వరం, పెద్దంపేట, సూరారం సబ్స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని మహదేవపూర్ విద్యుత్ శాఖ ఏఈ మంగళవారం ప్రకటనలో తెలిపారు. 33కెవిలైన్ మరమ్మతుల దృష్ట్యా సాయంత్రం 3:00నుండి 6:00సాయంత్రం వరకు విద్యుత్ అంతరాయం జరుగుతుందని తెలిపారు. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని వారు కోరారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ను స్ఫూర్తిగా తీసుకోవాలి



**రేగొండ, జనవరి 23, ప్రభాతవార్త**

విద్యార్థులు మహనీయుల గాథలు చదివి వారి నుండి స్ఫూర్తిని పొందాలని రేగొండ మండలం రామన్నగూడెం తండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామిడీ సతీష్ రెడ్డి అన్నారు. భారతీయ స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని పాఠశాల ఆవరణలో విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సతీష్ మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుసుమ వెంకటేశ్వర్లు, యూత్ జిల్లా నాయకులు రాజేందర్ నాయక్, మూడు వినోద్ కుమార్, రాజేందర్, మూడు అజయ్ కుమార్, లావుడ్యా సిద్దార్థ, సింధు, సాన్విక సాత్విక, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాహుల్గాంధీపై బీజేపీ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ ర్యాలీ

**ఏటూర్నాగారం, జనవరి 23, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ అగ్ర నేత్ర రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయయాత్రను బీజేపీ అడ్డుకొని దాడి చేయడానికి ప్రయత్నించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ రాహుల్గాంధీ భారత్ జోడో న్యాయయాత్ర ప్రజలతో నేరుగా ముఖా ముఖి చర్చలు జరిపి వారి సమస్యలు తెలుసుకోవడానికే ఈ యాత్రలు ప్రారంభించారని, కానీ అస్సాంలో బీజేపి ప్రభుత్వం రాహుల్ గాంధీ న్యాయ యాత్రను అడ్డుకునేందుకు ప్రయత్నించడం హేయమైన చర్యని దుయ్యబట్టారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్కు ప్రజల నుండి మంచి ఆధరణ వస్తుండటంతో ఒర్వలేకనే బీజేపీ ఇలాంటి ప్రయత్నాలకు ఒడి గడుతుందని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న, జిల్లా నాయకులు ఆయూబ్ఖాన్, వావిలాల నర్సింహారావు, ఖలీల్ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న యల్లయ్య, జిల్లా అ ధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## రెడ్యాతండా వాసికి పిహెచ్డి

**గూడూరు, జనవరి 23, ప్రభాతవార్త**



మండలంలోని కొల్లాపురం శివారు రెడ్యా తండాకు చెందిన దేవసోతు శంకర్ వరంగల్ కాకతీయ యూనివర్సిటీ నుండి పిహెచ్డి పట్టా పొందారు. దివ్యాంగుడైన శంకర్ విద్యా పరంగా పిజి పూర్తి చేసాడు. అదేవిధంగా కాకతీయ యూనివర్సిటీలో ఇంగ్లీష్ లిటరేచర్ కోర్స్ కొనసాగింపులో భాగంగా పిహెచ్డి కొరకు ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ మేఘనరావు పర్యవేక్షణలో 'అమితవ్ ఘోష్ సెలెక్ట్ ఫిక్షన్-ఎ స్టడీ ఇన్ హిస్టారికల్ పర్స్పెక్టివ్' అనే సిద్దాంత గ్రంథం సమర్పించాడు. ఇందుకుగాను యూనివర్సిటీ శంకర్కు డాక్టరేట్ ప్రకటించింది. పిహెచ్డి పట్టా పొందిన శంకర్ను ఆయన మిత్రులు, బంధువులు అభినందించారు.

## తునికాకు బోనస్ చెల్లించాలి

**గూడూరు, జనవరి 23, ప్రభాతవార్త**

జిల్లాలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన తునికాకు కూలీలకు అటవీశాఖ నుండి రావాల్సిన బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్రావు డిమాండ్ చేసారు. ఈ ప్రాంతంలో 2016 నుండి 2022 వరకు తునికాకు కూలీలకు చెల్లించాల్సిన బోనస్ డబ్బులు పెద్ద మొత్తంలో బకాయి పడి ఉన్నాయన్నారు. మొదటి రెండు సంవత్సరాలు పాక్షిక చెల్లింపులు చేసిన అటవీశాఖ ఆ తర్వాత 2018 నుండి 2022 వరకు పూర్తి స్థాయిలో బోనస్ డబ్బులు పంపిణీ చేయాలేదని ఆరోపించారు. చెల్లింపుల కొరకు తునికాకు కూలీలందరు తమ బ్యాంకు అకౌంట్లు, ఆధార్ వివరాలను అందజేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదన్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు తునికాకు కూలీల బోనస్ డబ్బులు వెంటనే చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని, లేని తీరుకు కూలీలతో కలిసి అటవీ కార్యాలయాలను ముట్టడిస్తామని అన్నారు.

## జై శ్రీరామ్ ఆకారంలో విద్యార్థులన ప్రదర్శన

-సెయింట్ మేరీస్ స్కూల్లో శ్రీరామ వేడుకలు

**హస్తన్ పర్తి, ప్రభాతవార్త:**



గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తిలో సెయింట్ మేరీస్ స్కూల్ విద్యార్థులు పాఠశాల ఆవరణలో సోమవారం జైశ్రీరామ్ ఆకారంలో కూర్చొని శ్రీరామ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి సంతోషంగా నిర్వహించుకున్నారు. అయోధ్య నగరంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఉదయం నుండి సాయంత్రం వరకు జై శ్రీరామ్ అంటూ వివిధ కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. పాఠశాల విద్యార్థులు జైశ్రీరామ్ ఆకారంలో కూర్చొని తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే దేశం పట్ల భక్తి భావాలను పెంపొందించుకొని, ఉన్న ఊరును కన్న తల్లిని, మాతృదేశాన్ని మరువరాదని తెలిపారు. దేవతల పట్ల భక్తిని కలిగి ఉండడం తప్పు కాదని, కానీ ఆ భక్తి మూఢనమ్మకాలకు దారితీసేలను కొని తెచ్చుకోవద్దని హితవు పలికారు. భారతదేశం అన్ని మతాలకు నిలయంగా విరాసిల్లుతున్న సందర్భంలో హిందువుల బలమైన కోరిక అయిన అయోధ్యలో రామ మందిర నిర్మాణం నేటితో పూర్తవడం భారతదేశ ప్రజలకు ఎంతో సంతోషాన్ని కలిగించే విషయమని తెలిపారు. ప్రతి పౌరుడు భక్తిని చాటుకుని సందర్భం ఇది అని గుర్తు చేశారు. ఈ వేడుకల్లో పాఠశాల యాజమాన్యం కల్పనారెడ్డి, నారాయణ రెడ్డి, వెంకటేశ్వర్లు, సదానందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపి లేదు, బిఆర్ఎస్ రాదు

**-పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి**

**-కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటిలు త్వరలోనే అమలు అవుతాయి**

**-కాంగ్రెస్ ప్రచార కమిటీ నాయకులు తీన్మార్ మల్లన్న**

*మహబూబాబాద్,జనవరి23,ప్రభాతవార్త*

తెలంగాణలో బిజెపి లేదు.. బిఆర్ఎస్ రాదు అని కాంగ్రెస్ ప్రచార కమిటీ నాయకులు తీన్మార్ మల్లన్న అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గణపురం అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్ రామచందర్‌నాయక్‌తో కలసి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి ఆదేశాల మేరకు త్వరలో జరుగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్‌కు రావడం జరిగిందని అన్నారు. 2020నవంబర్ వరకు డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులందరు ఫారం-18 ద్వారా ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ద్వారా ఓటుహక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 6న చివరి తేది ఉన్నందున మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గ పట్టభద్రులు ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటును నమోదు చేసుకోవాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజార్టీకి రెట్టింపు ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వచ్చేలా పట్టభద్రులు కృషి చేయాలని కోరారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమా మురళి నాయక్‌కు మున్సిపాలిటిలో మంచి పట్టు ఉందని ప్రతి ఒక్కరితో పట్టభద్రుల ఓటు నమోదు చేయించే బాధ్యత తీసు కోవాలని కోరారు. గతంలో ఎమ్మెల్సీగా పోటీ చేసిన సమయంలో విదేశాల నుండి చాలా మంది నేను చట్టసభల్లో ఉండాలని ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి దోచుకొని తిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు పూర్తి కాకముందే కేటిఆర్ కరెంట్ బిల్లులు సోనియాగాంధీ ఇంటికి పంపించాలని అనడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. అయితే కాళేశ్వరం బిల్లులు ఎవరి ఇంటికి పంపించాలి కేసిఆర్ ఇంటికి పంపించాలా అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటిలు తూచా తప్పకుండా అమలు చేస్తుందని, కాంగ్రెస్ అంటేనే బీదల పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం ఏ విధంగా కృషిచేశారో అదేవిధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా పట్టుదలతో పనిచేసి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ఆహర్నిశలు కృషిచేయాలని కోరారు. అనంతరం తీన్మార్ మల్లన్న, ప్రభుత్వ విప్ రామచందర్‌నాయక్, బెల్లయ్యనాయక్ లను మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమామురళినాయక్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమామురళినాయక్, కాంగ్రెస్ నాయకులు ఎర్ర నాగేశ్వర్‌రావు, గిరిధర్‌గుప్తా, నాళ్ల ప్రకాష్, నీరుటి సురేష్, ముస్తాఫా, వీరేందర్, శంతన్ రామరాజు, తీన్మార్ మల్లన్న టీం రజినికాంత్, సుదర్శన్, జీవన్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలి

మొదటి పేజి తరువాయి

మంగళవారం హను మకొండ జిల్లా కాజిపేట మండలం కడిపి కొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబం ధించిన రికార్డులను, మెడికల్ స్టోర్, ప్రసవాల గది, పేషెంట్ వార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది వివరాలతో పాటు మాత శిశు సంరక్షణ కార్యక్రమాలు, ఆరోగ్య కేంద్రానికి ఎంత మంది వస్తున్నారని వివరాలను వైద్యులు సిబ్బంది కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని స్థానిక వైద్యులు, సిబ్బందికి సూచించారు. మందుల గడువు, తేదిని గమ నించి ఇవ్వా లన్నారు. కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థితిగతులపై నివేదికను అంద జేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సాంబశివరావును కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కాజిపేట తహసీల్దార్ బావ్‌సింగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.




# రోడ్డు కబ్జాలపై కన్నెర

మొదటి పేజి తరువాయి

విరుచకపడ్డారు. వరంగల్ చౌరస్తాలో అక్రమంగా రోడ్డును ఆక్రమించి చేపట్టిన వర్ణం షాపింగ్ మాల్ నిర్మాణాన్ని బల్దియా అధికారులు యంత్రాలతో కూలగొట్టారు. వరంగల్ చౌరస్తా నుంచి పోచమ్మమైదాన్ వరకు చేపట్టిన ఆక్రమణల తొలగింపు ప్రత్యేక డ్రైవ్‌లో ర్యాంపులను తొలగించారు. అదేవిధంగా హన్మకొండ జాలేశ్వరాలయం పక్కన ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని కూల్చారు. దీంతో ఇతర వ్యాపారుల్లో భయం మొదలైంది. గ్రేటర్ పరిధిలోని మడికొండ, హనుమకొండ, కాశిబుగ్గ, నక్కలగుట్ట, కేయూసీ జంక్షన్ తదితర ప్రాతాల్లో ఆక్రమణలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. వారం రోజుల్లో ఈ అక్రమ నిర్మా ణాలకు సంబంధించిన సవరణలు చేపట్టాలని సూచించారు. లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, డీఆర్ఎఫ్ సిబ్బంది, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.







## కుక్క కాటుకు గురైన బాలునికి మేయర్ పరామర్శ

*పోచమ్మ మైదాన్, జనవరి 23, ప్రభాతవార్త*

ఇటీవల గ్రేటర్ వరంగల్ నగరంలోని 21 వ డివిజన్ ఎల్బీనగర్‌కు చెందిన ఇద్దరు పిల్లలను వీధి కుక్కలు గాయపరిచిన సంఘటనలో ఒక బాలుడి తలకు తీవ్ర గాయమైన సంగి తెలిసిందే. విషయం తెలుసుకున్న నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్‌లోని గార్డియన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడిని అలాగే వారి కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యుఎంసి సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, కార్పొరేటర్లు పుర్కాన్, గుండు చందన, పూర్ణ చందర్, తది తరులు పాల్గొన్నారు.



## వేసవిలో త్రాగునీటి ఎద్దడిపై ముందస్తు చర్యలు చేపట్టాలి

మొదటి పేజి తరువాయి



జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ అధికారులు, మున్సిపాలిటి పరిధిలో మున్సిపల్ కమిషనర్లు త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి కొరత లేకుండా మున్సిపాలిటి పరిధిలోని ఈదులపూసపల్లి రహదారిలో ఉన్న చెరువులను ముందస్తుగా నీటితో నింపాల న్నారు. త్రాగునీటి పథకాల కొరకు నిర్మిస్తున్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని 1491 ఓహెచ్ఎస్ఆర్‌ల కింద 1.73లక్షల నీటి సరఫరా టాప్ కనెక్షన్‌లు ఉన్నాయని 1700హాబిటేషన్‌లకు గాను 1139హాబిటేషన్‌లకు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో రామాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, మిషన్ భగీరథ అధికారులు సురేందర్, కృష్ణారెడ్డి, డిప్యూటి సీఈవో నర్మద, పంచాయతీ అధికారి హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్‌లు ప్రసన్నరాణి, రాజు, మున్వర్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

*మహబూబాబాద్, ప్రభాతవార్త*



జాతీయ ఓటర్ల దినోత్సవం జనవరి 25న జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్‌ల పరిధిలో ఘనంగా నిర్వహించాలని జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ బిఎల్ఓలను ఆదేశించారు. మంగళవారం ఐడి ఓసిలో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతి నిధులు ఓటర్లు తప్పనిసరిగా ఓటరు దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఓటుహక్కు విశిష్టతను తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, ఎన్నికల విభాగం అధికారులు పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ జిహెచ్ఎంఏ డైరీ ఆవిష్కరణ

*మహబూబాబాద్ రూరల్,జనవరి23,ప్రభాతవార్త*

మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం టిఎస్ జిహెచ్ఎంఏ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే మురళినాయక్ ఆవిష్క రించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదొవ తరగతి పరీక్షల్లో విద్యా ర్థులు ఉత్తమ ఫలితాలు సాదించేలా ప్రధానోపాద్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం అన్ని విధాలుగా విద్యారంగంలో అభివృద్ధి సాదించే దిశగా కృషిచేస్తుందని అదేవిధంగా ఉపాద్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా త్వరలో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఇస్లావత్ లచ్చిరాం, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ట్రెజరర్ సమ్మెట వెంకటేశ్వర్లు, మందుల శ్రీరాములు, జిల్లా నాయకులు బాలాజీనాయక్, వెంకటేశ్వర్లు, స్వప్న, మహిద్, సిరినాయక్, కోట్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మేడారం పనులు తొందరగా పూర్తి చేయండి

-భక్తులకు సౌకర్యంగా ఉండే విధంగా ఉండాలి

-జాతర పరిసరాల్లో చేస్తున్న పనుల పరిశీలన

-సమ్మక్క సారలమ్మ దేవతలకు మొక్కుల సమర్పణ

-బాలికలను రక్షిద్దాం పోస్టర్ ఆవిష్కరించిన అధికారులు

-ఆయా శాఖ అధికారులు గిరిజన ప్రిన్సిపల్ సెక్రటరి డా.శరత్







-అధికారులు అప్రమత్తంగా లేకపోతే పనులు వెనుకబడతాయి

మేడారం, ప్రభాతవార్త :

మేడారం పనులను తొందరగా పూర్తి చేయండి అని, పనులు అందుబాటులోకి తేవాలని గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరి డా.శరత్ అన్నారు. మంగళవారం మేడారాన్ని సందర్శించారు భక్తులకు సౌకర్యాలను కల్పించుటకు చేపట్టిన పనులను పరిశీలించారు. జంపన్నవాగు, చిలకలగుట్ట, రెడ్డిగూడెం, కాటాపురం, చింతలక్రాస్, నార్లాపురం చింతల క్రాస్, ఆర్టీసీ వై.జంక్షన్ ప్రాంతాలలో చేపట్టిన పనులను పరిశీలించారు. పనులు ఆలస్యం చేస్తున్నారని, ఇంకా వేగం పెంచాలని కలెక్టర్‌ను ఆదేశించారు. రెండు, మూడు రోజులకు ఒకసారి పరిశీలిస్తున్నా.. పనులు ఈ విధంగానే ఉంటాయా అని ప్రశ్నించారు. జంపన్నవాగులోని పనులు నల్లాల ఏర్పాట్లు బాగానే ఉన్నాయి. బావుల్లో పూడిక పనులు ఇంకా వెనుక బడి ఉన్నాయి ఏంటి అని ప్రశ్నించారు. అంతేకాకుండా భక్తుల రద్దీ పెరిగినందున లక్షల్లో వస్తున్నారని, సాగునీటిని అందుబాటుల్లోకి తేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగడంపై అధికారులను అభినందించారు. ఈ పనులన్ని కూడా ఇదే విధంగా ఉంటే బాగుంటుందని అన్నారు.

**-బాలికలను రక్షిద్దాం పోస్టర్‌ల ఆవిష్కరణ**

ఏజెన్సీ ప్రాంతంలోని బాలికలు ఏ విధంగా తరగతిలోకి వస్తున్నారో, అదేవిధంగా పట్టణాల్లోని బాలికలు కూడా సాంప్రదాయ సంస్కృతి ప్రకారంగా ప్రగతిలోకి రావాలని తెలంగాణ ప్రాంతంలోని బాలికలందరూ తల్లిదండ్రులు నడిపిన బాటలోనే నడవాలని, అందుకు అధికారులందరూ కంకణబద్ధులై ఉండాలన్నారు. బాలికలను రక్షించాలని, పోస్టర్‌లను విడుదల చేశారు. అన్ని శాఖల అధికారులు పోస్టర్‌లు ఆవిష్కరించిన విధంగా కృషి చేసినట్లు అయితే బాలికల రక్షణకు కృషి చేసిన వారు అవుతారని అన్నారు. పేరుకే పోస్టర్‌ల ఆవిష్కరణ అనే విధంగా కాకుండా ప్రతి ఒక్క శాఖ అదికారి కూడా తమ వంతు బాధ్యతగా మెలగాలని సూచించారు.

జాతర పనులను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎప్పటికప్పుడు పరిశీలించిన నివేదికలను ప్రభుత్వానికి పంపించాలన్నారు. అప్పుడే మేడారం జాతరపై ప్రభుత్వానికి శ్రద్ధ ఎక్కువగా ఉంటుందన్నారు. జాతర ఇంకా నెల రోజులే ఉందని, ఈ క్రమంలో జాతర పనులు ఏ మేరకు జరిగాయో కూడా తెలవకపోవడం అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా అధికారులు శ్రద్ధ వహించి పనులు తొందర పెట్టాలని, సెక్టోరియల్ అధికారులు తేదీల వారీగా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆలస్యం చేసినట్లు అయితే బాధ్యత మీరే వహించాలని హెచ్చరించారు. నిద్ర మత్తు వీడాలని, అప్పుడే భక్తులకు పనులు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ, ఐటిడిఏ పీవో అంకిత్, డీపీవో వెంకయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ, ఐటిడిఏ ఇంజనీరింగ్ శాఖ, ఆర్ అండ్ బీ శాఖ అధికారులు, ట్రాన్స్ కో అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఎండోమెంట్ శాఖ అధికారులు, తహసిల్దార్ తోట రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని సారలమ్మ పూజారి కాక అమృత కుటుంబం

-శిథిలావస్థకు చేరిన ఇంట్లోనే కాలం వెళ్ళదీస్తున్న వైనం

-2014 నుండి ఇప్పటి వరకు రావాల్సిన డబ్బులను ఇవ్వని ఎండోమెంట్ అధికారులు

-సమస్యలను తెలిపినా పట్టించుకోని అదికారులు

-కుటుంబం అనారోగ్యానికి గురైనా ప్రభుత్వం చేయూత లేనట్లేనా



మేడారం, ప్రభాతవార్త :

దేవతలు కొలువు దీరిన పూజా కార్యక్రమాల్లో ఉన్నటువంటి కన్నెపెల్లి గ్రామానికి చెందిన సారలమ్మ పూజారి కుటుంబం అభివృద్ధికి చాలా కాలంగా నోచుకోవడం లేదు. కాక అమృత పూర్వ కాలం నుండి సారలమ్మ పూజలు చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారు. అయినప్పటికి శిథిలావస్థకు చేరిన ఇంట్లోనే కాలం వెళ్ళదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. 2014వ సంవత్సరం నుండి 2023 వరకు గల తనకు రావాల్సి న డబ్బులను ఎండోమెంట్ అధికారులు కానీ, పెద్ద మనుషులు కానీ ఎన్ని ధఫాలుగా అడిగినప్పటికి సమస్యను ఎండోమెంట్ ఈవో రాజేందర్ దృష్టికి తీసుకువెళ్ళామని అన్నారు. ఇదిగో అదిగో అంటూ కాలం వెళ్ళదీస్తున్నారని విలేకర్ల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక స్తోమత లేనప్పటికి గట్టిగా గాలి దుమారం వ్యాపిస్తే కూలిపోయే ఇంట్లోనే ఉంటున్నారని అన్నారు. జూలై నెలలో కుండపోత వర్షాలకు వాగులు పొంగి ప్రవహించడంతో వరద ప్రవాహం కన్నెపెల్లిలోని సారలమ్మ గుడిని చుట్టుముట్టిందని అన్నారు. గుడి చుట్టుపక్కల గల పొలాలన్ని వరదతో ముంచెత్తాయని అన్నారు. దీంతో పొలాలన్ని పంట సాగును కోల్పోయాయని తెలిపారు. ఈ పొలాల్లో తన పొలం కూడా ఉందని, పంట సాగు కోల్పోయిందని అన్నారు. ఈ విషయాన్ని తహసిల్దార్ దృష్టికి తెచ్చామని చెప్పారు. వరద తాకిడికి తన ఇండ్లు చుట్టూ గల ఇండ్లన్ని గోడలు కూలిపోయాయని అన్నారు. ఇప్పటి వరకు రెవెన్యూ అధికారులు కానీ, ఇతర శాఖల అధికారులు కానీ వరద తాకిడికి గురైన కూలిపోయి దశలో ఉన్న ఇండ్లను పరిశీలించలేదని అన్నారు. అదేవిధంగా తన కుటుంబం ఆనారోగ్యానికి గురైతే ప్రభుత్వం చేయూత ఇవ్వలేదని, ఎండోమెంట్ అధికారులకు తెలిపినా ఆర్థికంగా ఆదుకుంటామని, మెరుగైన వైద్యం ఇప్పిస్తామని, తెలిపారే కానీ, సమస్యను పరిష్కరించలేదన్నారు. ఇప్పటికైనా ఎండోమెంట్ అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరామని అన్నారు. గత వారంలో రాష్ట్ర శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సందర్శించిన సందర్భంగా పైన తెలిపిన విషయాలన్ని తన దృష్టికి తీసుకువెళ్ళగా పరిష్కరిస్తామని తెలిపినట్లు తెలిపారు.

## చిత్ర లేఖనం పోటీలను సందర్శించిన ఎస్ఐ

ఏటూర్‌నాగారం, జనవరి 23, ప్రభాతవార్త:

మేడారం మహాజాతర - పోలీసుల సేవ అనే అంశంపై మండలంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలను జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కేజీబివి పాఠశాలను ఎస్ఐ కృష్ణ ప్రసాద్ సందర్శించి విద్యార్థులు గీసిన చిత్రాలను వీక్షించి విద్యార్థులను అభినందించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ చిత్ర లేఖనం . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్‌పిలు, డ్రాయింగ్ టీచర్లు పాల్గొన్నారు.

## అతుకుల బొంతలను తలపిస్తున్న రోడ్ల పనులు..!

-మేడారం ఊరిలోకి వెళ్ళే రోడ్డు అధ్వానంగా పనులు

-పనులను కాస్తా

-కోట్ల నిధులతో చేపట్టే పనులు కొళ్ళే విధంగా చేసే

-పనులను కాలయాపన చేస్తున్న కాంట్రాక్టర్‌ల వ్యవహారం

-పనులను నాణ్యత లేకుండా చేసిన పట్టించుకోని అధికారులు

మేడారం, ప్రభాతవార్త :

మేడారం భక్తులకు సౌకర్యంగా ఉండేందుకు నిర్మిస్తున్న తారు రోడ్డు నిర్మాణం అటుకుల బొంతను తలపిస్తుంది. కోట్లాది రూపాయలను ప్రభుత్వం బీటీ రోడ్ల నిర్మాణాలకు కేటాయించి మంజూరు చేసింది. పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్‌లు మాత్రం పనులను ఇష్టారాజ్యంగా చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. పనులను సంబంధిత శాఖల అధికారులు చూడకపోవడం మూలంగా ఇష్టారాజ్యంగా చేస్తున్నారని అంటున్నారు. ఆర్టీసీ వై.జంక్షన్ నుండి మేడారం ఊరిలోకి వెళ్తున్న బీటీ రోడ్డు పనులను అతుకుల బొంత వలెనే చేస్తున్నారు. అక్కడ ఒక ముక్క .. ఇక్కడ ఒక ముక్క అనే విధంగా పనులు చేస్తున్నారు. వాహనాలలో ఊరిలో నుండి గద్దెల వరకు వెళ్ళే భక్తులకు ఇబ్బందికరంగా ఉందంటున్నారు. రోడ్ల నిర్మాణాలు, ఎత్తు పల్లాలుగా ఉండడం మూలంగా అవస్థలు పడుతున్నారు. జాతర ఇంకా నెల రోజులే ఉంది. భక్తుల రద్దీ రోజు రోజుకు పెరిగిపోతుంది. రోడ్ల నిర్మాణం చేసే కల్వర్టుల నిర్మాణాలకు కందకాలుతీసి ఉన్నాయి. మొరీలు వేసినప్పటికి కాంక్రేట్ పనులు మాత్రం నాణ్యత లేకుండా ఉన్నాయి. ఏదో చేశామని, అంటున్నారే తప్ప రోడ్ల పనులన్ని నాసిరకంగానే ఉన్నాయని, జాతర అనంతరం నాశనం అయ్యే విధంగా చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. భక్తులు సందర్శించకపోవడం ఇబ్బంది కరంగా ఉందంటున్నారు. పట్టింపులేనట్లుగా అధికారుల వ్యవహారం నడుస్తుందని అంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు కూడా పనులను పరిశీలించకపోవడం జరుగుతుందని, క్వాలిటీ కంట్రోల్ అధికారులు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవంటున్నారు.

## ముత్యంపేటలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం ముత్యంపేటలో నేతాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ ప్రెసిడెంట్ అభిషేక్, మాజీ జడ్‌పిటిసి ఆదిరెడ్డి, ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ సంత ప్రకాష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద రెడ్డి, నాయకులు హరినాథ్, గంగ, స్వామి, మల్లేశం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

**-- రక్తదాన శిబిరం...**

నేతాజీ చంద్రబోస్ జయంతి సందర్భంగా యూత్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు రక్తదానం చేశారు.

## బాధిత కుటుంబానికి పలువురు పరామర్శ

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మాజీ ఉప సర్పంచ్ అల్లూరి నరసింహా రెడ్డి మంగళవారం సాయంత్రం మృతి చెందగా సమాచారం తెలుసుకున్న పలువురు నాయకులు ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

